## పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు

مَنۡ یَّہۡدِ اللّٰہُ
فَہُوَ الۡمُہۡتَدِیۡ
وَمَنۡ یُّضۡلِلۡ
فَاُولٰٓئِکَ ہُمُ الۡخٰسِرُوۡنَ○

**అనువాదం:** అల్లాహ్ ఎవరికి మార్గదర్శనము చేయునో వారే మార్గదర్శనేమును పొందువారు. ఎవరిని అతడు దుర్మార్గులుగా నిర్ణయించునో వారే నష్టపడువారు.

**(ఆరాఫ్: 179).**


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** **Qadian**

www.akhbarbadrqadian.in

సంపుటి: **7**

సంచిక : **46**

వార్షిక చందా 600/-రూ॥

**17 నవంబర్ 2022 క్రీ, శ. 21 రబీఉస్సాని 1444 హి,ఖ. 17 నభువ్వత్ 1401 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**ఏ విధముగానైతే ముసల్మానులు యూదులు, క్రైస్తవులను అనుసరించడం వలన యూదుల, క్రైస్తవుల చెడులను అలవర్చుకున్నారో అదే విధముగా వారిలో కొందరు బనీ ఇస్రాయీల్‌లో గడిచిన ఆ మహాత్ముల ఉన్నత స్థానము, స్థాయిని పొందుటకు అర్హులగుదురు.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

నేటి కాలంలో మూడువ భవిష్యవాణి ఆమోదించదగినదే. ఏ విధముగానైతే ముసల్మానులు యూదులు, క్రైస్తవులను అనుసరించడం వలన యూదుల, క్రైస్తవుల చెడులను అలవర్చుకున్నారో అదే విధముగా వారిలో కొందరు బనీ ఇస్రాయీల్‌లో గడిచిన ఆ మహాత్ముల ఉన్నత స్థానము, స్థాయిని పొందుటకు అర్హులగుదురు. దేవుడు ముసల్మానులకు యూదుల, క్రైస్తవుల చెడులలో కొంత భాగమును ఇచ్చి వారిని యూదులుగానే పిలిచినప్పుడు మరి వారి అవతార పురుషులు, ప్రవక్తల స్థాయిని ముస్లిం సమాజంనకు అందకుండ జేయడం దేవునిపై ఒక చెడు అభిప్రాయమును కల్గిస్తుంది. అలాంటప్పుడు ఈ సమాజం ఉత్తమమైన సమాజంగా ఎలా పిలువ బడుతుంది?. ఒకరకముగా ఇదొక దుష్ట సమాజంగా మిగిలినదనే చెప్పుకోవచ్చును. అన్ని రకాల చెడులు వీరికి ఒక భాగ్యముగా లభించినప్పుడు మరి సత్కార్యములు వీరికి భాగ్యముగా ఎందుకు లభించవు. బనీఇస్రాయీల్ ప్రవక్తలకు వారసులుగా, ప్రతిరూపాలుగా ఈ సమాజీకులలో కొందరికి కూడ ప్రవక్తల, సందేశహరుల రూపంలో అవతరించే భాగ్యము లేదా?. ఒకవైపు ఈ సమాజీకులలో వేల మంది యూదుల గుణగణాలను అలవర్చుకొన్నను, మరి కొన్ని వేల మంది క్రైస్తవ ధర్మమును స్వీకరించినను , ఒక్క వ్యక్తి కూడ గత ప్రవక్తలకు వారసులుగా, వారి అనుగ్రహములు పొందుటకు అర్హుడు కాకుండుట పోవడమనేది దేవుని కరుణాప్రపూర్ణతకు చెందని విషయం. మరల ఏ విధముగానైతే ఈ సమాజీకులు యూదులు, క్రైస్తవులుగా మారునని తెల్పినట్లు పూర్తి అయినదో అదే విధముగా ఈ సూక్తి **ఇహ్‌ది నస్సిరాతల్ ముస్తకీమ సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం** ద్వారా బహిర్గతమగు భవిష్యవాణి కూడ పూర్తి కావాలి. అంతేగాక ఏ స్థితిలో ఈ సమాజానికి వేల చెడు పేర్లను అంటగట్టడం జరిగిందో, పవిత్ర ఖుర్‌ఆన్, అహ్‌దీసులు ప్రకారం ఏ విధముగా వీరు యూదులుగా మారునని వీరి భవితంలో వ్రాసి ఉన్నదో అదే విధముగా, అట్టి పరిస్థితులలో వీరు దేవుని అనుగ్రహమును పొందుటకు అధిక అవశ్యకులు కావలసియున్నది. ఏ విధముగానైతే వీరు తమ పూర్వీకుల చెడులను వారసత్వముగా అలవర్చుకొనిరో, అదే విధముగా వారి మంచిని కూడ వీరిలో కొందరు వారసత్వంగా పొందవలసి ఉన్నది. అందుకే అల్లాహ్ తాలా ఇహ్‌దిన్నసిరాతల్ ముస్తఖీమ్‌లో ఈ శుభవార్తనివ్వడం జరిగింది. అనగా ఈ సమాజీకులలో కొందరు గత ప్రవక్తల అనుగ్రహములను పొందెదరు. అంతేగాని కేవలం యూదులు, క్రైస్తవులుగానే పరివర్తనం చెందరు. పైగా వీరు ఆ జాతుల చెడులను పొందెదరు గాని మంచిని పొందలేరనునది పూర్తిగా అవాస్తవం. ఈ విషయమును గూర్చి తహ్‌రీమ్ ఆధ్యాయములో కూడ ఒక సంజ్ఞ గలదు. అదే మనగా ఈ సమాజంలో కొందరు మరియం సిద్ధీఖను పోలి ఉందురు. వారు ఎంతో పవిత్రతను అలవర్చుకొనిరి. అప్పుడు వారి గర్భములో ఏసు ఆత్మకు జీవం పోయడమైనది. ఫలితముగా ఏసు వారి నుండి జన్మించెను. అదే విధముగా ఈ సమాజంలో కూడ ఒక వ్యక్తికి ముందుగా మరియం స్థాయి లభించును. ఆ తరువాత అతని ద్వారా ఏసు ఆత్మకు జీవం పోయ బడును. ఈ విధముగా మరియం నుండి ఏసు వెలువడు సంకేతము కూడ ఈ సూక్తిలో గలదు. అనగా అతడు మరియం విశిష్టతల నుండి ఏసు విశిష్టతల వైపునకు పరివర్తనం చెందును. అలా మరియం అనబడే లక్షణం ఏసు అనబడే బాలుడికి జన్మనిచ్చును. ఈ విధముగా అతడు ఇబ్నే మరిమంగా పిలువబడును. కావున బరాహీనే అహ్మదియ్య మొదటి భాగంలో నన్ను మరియం అని పిలువబడింది. అదే విధముగా పుట 241లో గల ఈ దైవవాణి కూడ **అన్నా లకా హాజ** అనగా ఓ మరియం నీవు ఈ అనుగ్రహంను ఎక్కడి నుండి పోందావు?. దానిని బలపరుస్తుంది. మరల బరాహీనే అహ్మదియ్యలోని పుట 226లో గల దైవవాణి కూడ **హుజ్ ఇలైక బిజజ్‌అల్ నఖ్‌లతి** అనగా ఓ మరియం ఖర్జూరపు కొమ్మను పట్టుకొని ఊపుము దానిని బలపరుస్తుంది. అదే విధముగా బరహీనే అహ్మదియ్య పుట 496లో ఒక దైవవాణి ఈ విధముగా గలదు. **యా మరియం ఉస్‌కున్ అంత వ జౌజుకల్ జన్నతి నఫక్‌తు ఫీక మిన్ లదున్ని రూహుల్ సిద్‌ఖ్.** అనగా ఓ మరియం! నీవు నీ మిత్రులతో స్వర్గంలో ప్రవేశించుము. నేను నా వైపు నుండి నీలో ఒక పరిశుద్ధ ఆత్మకు జీవం పోశాను. అల్లాహ్ తాలా ఈ సూక్తి ద్వారా నాకు పరిశుద్ధ ఆత్మ అని నామకరణం చేశాడు.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2304) కఅబ్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు. వారు తన తండ్రిని గూర్చి ఇలా తెలిపారు. వారికి మేకలుండేవి. అవి సలఅ పర్వతముపై మేస్తుండేవి. మా సేవకురాలు ఒకరు మా మేకలో ఒక మేక చనిపోవడాన్ని గమనించింది. ఆమే ఒక రాయిని తీసుకొని ఆ మేకను (జబాఅ ) కోసివేసింది. హజ్రత్ అకబ్ రజి తమ కుటుంబీకులతో ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ విషయంను గూర్చి అడిగి తెలుసుకోకుండా ఎవరు ఆ మాంసాన్ని తినకూడదని అన్నాను. లేదా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి ఎవరినైన పంపించి ఈ విషయంను గూర్చి తెలుసుకోనంత వరకు అని అని ఉండవచ్చును. వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ మానంను గూర్చి అడుగగా, లేదా ఎవరినైన పంపించి అడిగించగా, హుజూర్ (స) ఆ మాంసాన్ని తినవచ్చునని అనుమతినిచ్చారు. ఉబైదుల్లాహ్ ఇలా అన్నారు. నాకు నచ్చిన విషయంవేమనగా, ఆమె ఒక సేవకురాలైనా కూడ మేకను (జబాఅ) చేసింది.

విశ్లేషణ: హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలీ ఉల్లాహ్ షా రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు. ఈ హదీస్ హలాల్ మరియు హరామ్ పరిధికి చెందినది కాదు. పర్యవేక్షణకు చెందినది. ఆ సేవకురాలు ఆ మేకలుగల వ్యక్తి యాజమాన్యంలో ఉన్నది. అందుకే ఆ మేకల మందను కాపాడవలసిన బాధ్యత ఆమేపై ఉన్నది. అందుకే ఆమే ఎంతో సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తూ చనిపోతున్న మేకను చూసి వెంటనే జబాఅ చేసింది. ఇలా పర్యవేక్ష బాధ్యతలు తీసుకున్నవారు, యాజమాన్య బాధ్యత ఉన్నవారు చేయవచ్చును. అది సమంజసమే అనబడుతుంది. పర్యవేక్షకుడు నష్టాన్ని నుండి కాపాడడానికి తప్పని పరిస్థితులలో అలా చేయు అధికారంను కల్గియుంటాడు. **(బుఖారి కితాబుల్ బుయూఉ సంపుటి4, ప్రచురణ 2008).**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

**నేటి కాలంలో మన జమాఅత్‌కు మస్జిద్‌ల ఆవశ్యకత చాలా ఎక్కువగా ఉన్నది. ఇది దేవుని గృహము. ఏ గ్రామములోనైన, ఏ నగరంలోనైన మన మస్జిద్‌ను నిర్మించినచో జమాఅత్ అభివృద్ధికి పునాది పడిందని అర్థం చేసుకోండి. ..... కాని" తెలిపారు. " మస్జిద్ నిర్మాణంలో పూర్తి స్వచ్ఛతయే సంకల్పమై ఉండాలి. కేవలం అల్లాహ్ కొరకే నిర్మించాలి. "**

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: అల్లాహ్ మరియు ప్రళయ దినమును విశ్వసించువారే అల్లాహ్ యొక్క మస్జిద్‌లను జనావాసాలుగా తీర్చిదిద్దుతారు. కావున మస్జిద్‌లను జనావాసాలుగా తీర్చిదిద్దేవారిలో మనం కూడ చేరాలి. ఒక నమాజ్ నుండి మరొక నమాజ్ వరకు ఎదురు చూస్తుండడమే మస్జిద్‌ను జనావాసాలుగా తీర్చిదిద్దేవారి గుర్తులు.**

---

**మస్జిద్ బైతుల్ అక్రామ్ డెల్లాస్ అమెరికా యొక్క ప్రారంభోత్సవ సందర్భమును ఉద్దేశించి జమాఅత్ సభ్యులకు అహ్మదీయ్య ముసల్మానులు తమ బాధ్యతలను నెరవేర్చాలని హుజూర్ అన్వర్ గారి సూచనలు.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 07 అక్టోబర్ 2022, (07 ఇఖాఅ 1401 హి.శ) తేదిన మస్జిద్ బైతుల్ ఇక్రామ్ డల్లాస్, టెక్సాస్ అమెరికాలో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

اَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَاَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَ رَسُوْلُهٗ
اَمَّا بَعْدُ فَاَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ -
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ○
اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

قُلْ اَمَرَ رَبِّيْ بِالْقِسْطِ ۗ وَاَقِيْمُوْا وُجُوْهَكُمْ عِنْدَ كُلِّ مَسْجِدٍ وَّادْعُوْهُ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ ۚ كَمَا
بَدَاَكُمْ تَعُوْدُوْنَ ﴿۳۰﴾ فَرِيْقًا هَدٰى وَفَرِيْقًا حَقَّ عَلَيْهِمُ الضَّلٰلَةُ ؕ اِنَّهُمُ اتَّخَذُوا الشَّيٰطِيْنَ اَوْلِيَآءَ مِنْ
دُوْنِ اللّٰهِ وَيَحْسَبُوْنَ اَنَّهُمْ مُّهْتَدُوْنَ ﴿۳۱﴾ يٰبَنِيْٓ اٰدَمَ خُذُوْا زِيْنَتَكُمْ عِنْدَ كُلِّ مَسْجِدٍ وَّكُلُوْا وَاشْرَبُوْا
وَلَا تُسْرِفُوْا ۚ اِنَّهٗ لَا يُحِبُّ الْمُسْرِفِيْنَ ﴿۳۲﴾ (الاعراف:30 تا 32)

అనువాదం: నీవు వినుము! " న్యాయమును పాటించుమని, మీరు ప్రతి మస్జిద్‌లో తన శ్రద్ధ (అల్లాహ్ వైపు) వహించుమని, ధర్మమును అతని కొరకే ప్రత్యేకించుచు అతనినే పిలువుడని, నా ప్రభువు ఆదేశించెను. మిమ్ములను మొదటిసారి పుట్టించునట్లు మీరు (మరణించిన తరువాత) తిరుగుదురు." ○ ఒక పక్షమునకు అతడు మార్గదర్శనమును ప్రసాదించెను మరొక పక్షమునకు దుర్మార్గము తప్పనిసరి అయ్యేను. నిశ్చయముగా అల్లాహ్‌ను విడిచి షైతాన్‌లను మిత్రులుగా చేసికొనినవారు వీరు. వారు మార్గదర్శనమును పొందిన వారిని అవమానింతురు. ○ ఓ అదమ్ సంతతి ప్రజాలారా! ప్రతి మస్జిద్‌లో తన అలంకరణ (ధర్మమును పాటించు దుస్తువులు) వెంటనిడుకొనుము. తినుడు, త్రాగుడు, కాని హద్దులు మీరకుడు, నిశ్చయముగా అతడు హద్దులు మీరు వారిని ఇష్టపడడు. (ఆరాఫ్: 30-32)

అల్లాహ్ తాలా ఈ రోజు మీ మస్జిద్‌ను ప్రారంభించుకొను భాగ్యాన్ని మీకు కల్పిస్తున్నాడు. నిజానికి కొంత కాలం క్రితమే ఈ మస్జిద్ నిర్మాణం పూర్తిఅయినప్పటికి నేడు మాత్రం సాంప్రదాయ బద్ధముగా ప్రారంబోత్సవం జరుగుతుంది. ఇక్కడి మస్జిద్ కొసం మొదట ఒక ప్రాంగణాన్ని నిర్మించారు. కాని నేడు మస్జిద్ రూపంలోనే నిర్మాణాన్ని చేపట్టారు. మొత్తానికి నేడు ఇక్కడ ఒక అందమైన, చాలా సౌకర్యవంతమైన మస్జిద్‌ను నిర్మించుకున్నారు. నమాజ్ చదువువారి దృష్ట్యా కూడ చాలా విశాలముగా ఉన్నది. ఈ మస్జిద్ నిర్మాణంలో భాగస్వాములైన వారందరికి అల్లాహ్ తాలా ఈ మస్జిద్ హక్కును చెల్లించు భాగ్యమును కూడ కల్పించుగాకా!.

మీరు స్వచ్ఛమైన మనస్సుతో కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకే ఈ మస్జిద్‌ను నిర్మించినవారై ఉందురుగాకా!. మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ క్రింది ప్రవచనం నుండి కూడ అనుగ్రహాన్ని పొందు భాగ్యాన్ని కల్పించుగాకా!. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆ ప్రవచం ఇలా గలదు. ఎవరైతే అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు మస్జిద్‌ను నిర్మిస్తారో అల్లాహ్ తాలా కూడ వారి కొరకు అలాంటి గృహాన్నే నిర్మిస్తాడు. (సహి ముస్లిం, కితాబుల్ మసాజిద్, బాబ్ ఫజల్ బినాఅల్ మస్జిద్...... హదీస్ 1189)

అల్లాహ్ తాలా ప్రీతిని పొందడం కోసం నిర్మించే మస్జిద్ యొక్క పని కేవలం మస్జిద్‌ను నిర్మించడంతోనే పూర్తిగాదు. మానవుడు అతని ఆదేశాలకు అనుగుణముగా నడుచుకున్నప్పుడు, అతని ఆరాధనల హక్కులను చెల్లించినప్పుడు, అతని దాసుల హక్కులను చెల్లించినప్పుడు, విధేయతతో, స్వచ్ఛతతో ధర్మమునకు ప్రాపంచికతపై ప్రాధాన్యతనిచ్చినప్పుడు, తాము చేసిన బైఅత్ హక్కులను నెరవేర్చినప్పుడు అల్లాహ్ తాఆలా యొక్క ప్రీతి మానవునికి లభిస్తుంది.

మనం ఈ కాలపు ఇమాంను మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యమైన శిష్యుడిని విశ్వసించినందుకు మనం ఎంతో అదృష్ట వంతులము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించడం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేయడం వలన మనపై చాలా పెద్ద బాధ్యత ఉంటుందనే విషయాన్ని మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. హుజూర్ అలైహిస్సలాం గారి బైఅత్ చేయడంతో మన పని పూర్తిఅయిపోదు. గతంలోకన్న ఎక్కువ బాధ్యతలు పెరుగుతాయి. అప్పుడే మనం అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన వాగ్దానాలకు అర్హులము అవుతాము. కావున మన బాధ్యతలను మనలో ప్రతి ఒక్కరు ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.

ఈ మస్జిద్‌ను ఎల్లప్పుడు నమాజ్‌లతో నిండియుండునట్లు చూడడం మన బాధ్యత. పరస్పరం ప్రేమానురాగాలతో కలిసి మెలసి ఉండడం కూడ మన బాధ్యతయే. మత సామరస్యం, సోదరభావాల సందేశాలను ప్రపంచవ్యాప్తముగా విస్తరింపజేయడం మన బాధ్యతయే. నిరంతరం దుఆలతో తమను తాము సంస్కరించుకోవడం కోసం ప్రయత్నించడం కూడ మన బాధ్యతయే. మన వారసుల సంస్కరణ కోసం ఆలోచించడం కూడ మన బాధ్యతయే. ఈ బాత్యలను నెరవేర్చినప్పుడే మనం మస్జిద్‌ల హక్కులను చెల్లించగలము.

హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఒక సందర్భములో ఈ విధముగా తెలిపారు. "ఏ ప్రాంతంలోనైతే ఇస్లాంను గూర్చి అవగాహనను కల్పించాలని కోరుకుంటారో ఆ ప్రాంతంలో మస్జిద్‌ను నిర్మించండి."

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 119, ఎడిషన్ 1984)

ఇప్పుడు ఈ మస్జిద్ నిర్మాణం వలన బహిర్గతముగా ఈ ప్రాంతంలో కూడ ఇస్లాంను గూర్చిన అవగాహన కల్గుతుంది. కొంత మంది పొరుగువారు కూడ వచ్చారు. ఈ రోజులలో అధికులు వచ్చిపోతూ ఉన్నప్పటికి, అధికులు గుంపులు గుంపులుగా ఉన్నప్పటికి, బిగ్గరగా మాట్లాడుకోవడం జరిగినప్పటికి వారు మాత్రం తమ సదభిప్రాయాలను మాత్రమే వెల్లడించారు. ప్రక్కనే ఉన్నటువంటి ఒక పొరుగు వ్యక్తి కొన్ని రోజుల క్రితం కలవడానికి వచ్చి "మేము మీ ప్రజలకు పొరుగువారిగా ఉండడం నిజంగా మాకు సంతోషాన్నిస్తుంది" అని అన్నారు. మొత్తానికి మనం ఏ పరిస్థితులలోనైన మన పొరుగువారి మంచి చెడులను చూసుకోవాలి. ఇక్కడ అనవసరమైన అరుపులు కేకలు వంటివి అరువకూడదు, వేయకూడదు. చట్టపరిదిలో ఉంటూ అన్ని పనులను చేసుకోవడానికి ప్రయత్నించాలి. మొత్తానికి మస్జిద్ వలన పొరుగువారికి పరిచయం ఏర్పడుతుంది. ఇక్కడి మార్గం ద్వారా ప్రయాణించు వారికి కూడ తెలుస్తుంది. ఈ పరిచయపు మార్గాలు తెరుచుకోవడం ద్వారా ప్రచార మార్గాలు కూడ తెరుచుకుంటాయి. కావున ప్రతి అహ్మదీయుడు ఇస్లాం యొక్క

బోధనలకు నిదర్శనంగా నిలువవలెను, నిలువాలి కూడ. ప్రపంచీకులతో ఉంటూ, ప్రాపంచిక పనులను చేస్తూకూడ తమ ధర్మానికి ప్రాపంచికతపై ప్రాధాన్యతనిచ్చే ప్రజలు కూడ ఈ ప్రాపంచిక సమాజంలో ఉన్నారు అనే అదే విధముగా తమ సృష్టికర్త, సర్వశక్తివంతుడైనా అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని పెంచుకున్న వారు, మానవ సమాజం పట్ల సానుభూతికి చూపించేవారు, ప్రజలకు సహకరించు వారు కూడ ఉన్నారు అనే ఒక స్పష్టమైన వ్యత్యాసం కనిపించాలి. ప్రపంచీకులు ఈ వ్యత్యాసాన్ని చూసినప్పుడే వారిలో కూడ తెలుసుకోవాలనే కోరిక జనిస్తుంది. అలా ఇస్లాం యొక్క ప్రచార మార్గాలు తెరుచుకుంటాయి. కావున ఇక  నుండి ప్రతి అహ్మదీయుడు గతంలో కంటె ఎక్కువగా ఇస్లామీయ బోధనలకు అనుగుణముగా నడుచుకోవలసిన అవసరం ఉన్నది.

మొత్తానికి నేను పారయణం చేసిన సూక్తులలో కూడ మస్జిద్‌తో అనుబంధాన్ని పెంచుకునే వారికి అల్లాహ్ తాలా కూడ కొన్ని బాధ్యతలను గూర్చి శ్రద్ధను కల్పించాడు. అన్నిటి కంటే ముందుగా అల్లాహ్ తాలా న్యాయబద్ధముగా వ్యవహరించుము అని తెలిపాడు. న్యాయబద్ధముగా వ్యవహరించు అంశమును గూర్చి అల్లాహ్ తాలా మరొక సూక్తిలో ఈ విధముగా తెల్పుచున్నాడు. ఏ జాతి శత్రుత్వం కూడ నిన్ను న్యాయబద్ధత నుండి దూరం చేయకూడదు. ఇలాంటి న్యాయబద్ధతకు చెందిన ప్రామాణికాన్ని ఆచరించు వ్యక్తి ఇతరుల కొరకు ఎన్నడు చెడు భావనలను కల్గియుండడు. ఇతరులకు నష్టాన్ని కల్గించే అవకాశం ఉండదు. ఇలాంటి వారు ఎదుటి వారికి ఏ విధముగా ప్రయోజనాన్ని చేకూర్చుదాము అని అవకాశం కోసం ఎదురు చూస్తుంటారు. ఏ విధముగా సహాయపడను అని చూస్తుంటారు. ఇంతగా హక్కులను చెల్లించు మానవులు ఉన్నచో ఖచ్చితముగా వారి ప్రాంతంపై చాలా మంచి ప్రభావం పడుతుంది.  ఈ మంచి ప్రభావమే తిరిగి ప్రచారపు మార్గాలను తెరుచుటకు దోహదపడుతుంది. కావున అల్లాహ్ తాలా నిజమైన విశ్వాసులకు, మస్జిద్‌కు వచ్చేవారిని ఉద్దేశించి మస్జిద్‌ను ఆధారము చేసుకొని చేయునట్టి మొట్టమొదటి హితోపదేశము ఏమిటనగా, దేవుని దాసుల హక్కులను చెల్లించుటకు తగిన ఏర్పాట్లను చేసుకొనుము. ఇందుకోసం అన్నిటి ముఖ్యమైన ఆధారం న్యాయబద్ధతను పాటించడం. ఒకవైపు అల్లాహ్ తాలా అన్యమతస్థులతో, శత్రువులతో న్యాయబద్ధముగా వ్యవహరించమని ఆదేశించినప్పుడు తమ వారితో ఏ స్థాయిలో ప్రేమానురాగాలతో ఉండాలి. ఈ స్థితి నెలకొన్నప్పుడే అల్లాహ్ తాలా యొక్క ప్రేమానురాగాలతో కూడిన దృష్టి వారిపై పడుతుంది. ఇలాంటి వారు అల్లాహ్ తాలాను ఆరాధించుటకు మస్జిద్‌లోకి ప్రవేశించినచో అల్లాహ్ తాలా వారి ఆరాధనాలను స్వీకరిస్తాడు.  కాని ఒక వ్యక్తి తన ఇంట్లో తన భార్యతో మర్యాదగా నడుచుకోకుండా అనుక్షణం ఆమేను సూటిపోటి మాటలతో హింసించుతున్నచో, అతనిని చూసి పిల్లలు భయపడుచున్నచో, అలాంటి వ్యక్తి తన నడవడిక ద్వారా తన పిల్లలను ధార్మికత నుండి దూరం అవుటకు కారకుడగును. ఇలాంటి వ్యక్తుల జమాఅత్ సేవలు మరియు అల్లాహ్ తాలాకు చేయు ఆరాధనలు ఏవియు అల్లాహ్ సన్నిధిలో ఆమోదించబడవు. ఈ ద్వంద్వైకరి వలన అతడు మోసపోతున్నాడు. ఈ వైకరితో అతడు మరొకరిని మోసం చేయడం లేదు, తనను తానే మోసం చేసుకుంటున్నాడు.

కావున ఎవరైతే ప్రాపంచిక పరంగా, కుటుంబ పరముగా న్యాయబద్ధతను కొనసాగిస్తుంటారో , ఎవరి ఆచరణలు, మాటలు బయటి పరంగా మనస్సు పరంగా ఒకే విధముగా ఉంటాయో వారే నిజమైన విశ్వాసలు. ఇలాంటి వారే నిజముగా మస్జిద్‌యొక్క హక్కులను చెల్లించువారగుదురు. ఎందుకనగా వారి మనస్సులు అల్లాహ్ తాలా భయంతో నిండిఉంటాయి.

కావున ఆ ప్రామాణికమునకు చేరుకోనుటకు మనలో ప్రతి ఒక్కరు ప్రయత్నించాలి. లేనిచో మస్జిద్‌ను నిర్మించడం, ఇక్కడికి వచ్చి తలపై ఉన్న భారాన్ని దించుటకోవడం కోసం త్వరత్వరగా నమాజ్‌లు సల్పినచో ఇవి ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చవు. మానవుడు ఈ ప్రామాణికాన్ని పొందినప్పుడు అతడు అల్లాహ్ దృష్టిలో ఒక అమాయకపు బాలుడిగా భావించబడుతాడు. అతని అంతిమము శుభదాయకం అవుతుంది. ఎందుకనగా అతడు అల్లాహ్ తాలా హక్కులతో పాటు అతని దాసుల హక్కులను కూడ చెల్లిస్తున్నాడు. కావున నేను చాలా నమాజ్‌లు చదువుతున్నాను, 5 పూటలు నమాజ్ సల్పడం కోసం మస్జిద్‌కు వస్తున్నాను, జమాఅత్‌కు సేవ చేస్తున్నాను ఇవి చాలును అని ఎవరు కూడ గర్వించకూడదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. “ఎవరైతే దాసుల హక్కులను చెల్లించరో వారు దేవుని హక్కులను కూడ చెల్లించని వారగుదురు. ”

(జామిఅ తిర్మిజి, అబూవాబుల్ బర్రు వ స్సలాతు, బాబ్ మా జాఅ ఫి ష్షుకరి... హదీస్ 1954)

మొత్తానికి మనలో ఎవరు కూడ ఇలాంటి భ్రమలో ఉండకూడదు. నిజమైన భక్తుడు మస్జిద్‌లను జనావాసాలుగా మార్చును. అతడు దైవభీతిని, నిష్టాపరతను కల్గియుండి అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకొనును.  ఆ తరువాత అల్లాహ్ తాలా మరల  శ్రద్ధను కల్పిస్తూ ఇలా తెలిపాడు. ఒకవేళ మీరు అల్లాహ్ తాలా యొక్క ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోనిచో, ధర్మమును అల్లాహ్ కొరకు ప్రత్యేకిస్తూ తమ స్థితి గతులను చక్కదిద్దుకొనుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించనిచో, ప్రాయశ్చిత్తం మరియు పాశ్చాత్తాపముల వైపు నిరంతరం శ్రద్ధ చూపనిచో షైతాన్ మీపై ఆధిపత్యాన్ని చెలాయిస్తుంది. అందుకే అల్లాహ్ తాలా ముందు మోకరిల్లుతూ ప్రాయశ్చిత్తం మరియు పాశ్చాత్తాపంల వైపు శ్రద్దను చూపండి. నేడు నెలకొన్న ఈ ప్రాపంచిక పరిస్థితులలో ఇటువైపు శ్రద్ధ చూపడం చాలా ముఖ్యం. అప్పుడే మనకు విజయం చేకూరుతుంది. అప్పుడే మనం ఒక అమాయక బాలుడి వలే అల్లాహ్ తాలా సన్నిధిలో హాజరుకాగలము.

ముసల్మానుల పరిస్థితులు దిగజారడం వలనే ఇస్లాం నెమ్మది నెమ్మదిగా క్షీణించడం మొదలు పెట్టింది. వారు న్యాయబద్ధతను, ఆరాధనలను ప్రదర్శన కారితనంగా పాటించడం, ఆచరించడం వంటివి చేస్తూ వారి హక్కులను  చెల్లించలేదు. అందుకే అన్ని చేజారిపోయాయి.

అందమైన మస్జిద్‌లను వారు నిర్మిస్తూ వచ్చారు. నేడు కూడ నిశ్చయముగా నిర్మిస్తున్నారు. నేడు పాకిస్తాన్‌లో అహ్మదియ్య మస్జిద్‌లను కూల్చివేస్తున్నారు. ఎందుకనగా అహ్మదీయుల మస్జిద్ రూపురేఖలు వారి మస్జిద్‌ల రూపురేఖలను పోలి ఉండకూడదని. వారి మస్జిద్‌లకు మినారులు ఉండకూడదని, వాటిలో మెహ్‌రాబ్‌లు ఉండకూడదని అలా చేస్తున్నారు. కాని వారి మస్జిద్‌లలో కరుణామయుడి దాసులు మాత్రం పుట్టకరావడం లేదు. తాముఅహ్మదీయులపై దౌర్జన్యం చేస్తున్నామని వారికే వారే గర్విస్తుంటారు. లేదా వారి దృష్టిలో వారందరిని సన్మార్గంలో నడుపించుటకు ప్రయత్నిస్తున్నామని భావిస్తున్నారు. మొత్తానికి పూర్వ కాలంలో కూడ ఈ క్షీణత వచ్చింది. అలా రావడానికి గల కారణం ప్రజలు మస్జిద్‌లకు భక్తిరహితముగా వచ్చేవారు. చూడడానికి వచ్చేవారు. వారితో కొంత మంది నిజమైన ముసల్మానులు కూడ ఉండేవారు. అయినా కూడ క్షీణత వచ్చింది. మొత్తానికి ఇవన్నియు జరుగవలసిందే. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అంశాలను గూర్చి ముందే హెచ్చరించారు. కాని ఆ అంధాకర కాలం తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రాకతో తేజోమయమైన కాలం వచ్చింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్య శిష్యుడి బైఅత్ చేయు భాగ్యమును పొందాము. వారితో ధర్మానికి ప్రాపంచంపై ప్రాధాన్యతనిస్తాము, పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలకు అనుగుణముగా నడుచుకుంటామనే వాగ్దానం మనం చేశాము. కావున నేను ముందు తెల్పినట్లుగా మనం ఆయా అంశాలపై  శ్రద్దను కనబర్చవలసి ఉంటుంది. అన్యుల మస్జిద్‌ల యొక్క స్థితిగతుల వలే మన మస్జిద్ స్థితి గతులు కాకుండా చూసుకోవాలి. ఈ అంశంను గూర్చి హజ్రత్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి ఒక కథనము గలదు.  ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: త్వరలోనే ఒక కాలం రాబోవుచున్నది.  ఆ కాలంలో పేరుకే ఇస్లాం తప్పమరేమి ఉండదు. పదాలకే పరిమితమై తప్ప ఖుర్‌ఆన్ ఉండదు. ఆ కాలపు ప్రజలు చూడడానికి మస్జిద్‌ల నుండిగా ఉంటారు కాని మార్గదర్శక రహితముగా ఉంటారు.  వారి ఉలమాలు ఆకాశం క్రింద జీవనం సాగిస్తున్న ప్రాణులలో అతి నీచమైన ప్రాణులుగా ఉంటారు. వారి నుండే విపత్తులు మొదలవుతాయి. వారి వైపే విపత్తులు తిరిగిపోతాయి

(అల్ జామిఅ లిషుఅబుల్ ఈమాన్, భాగం 3, పుట 318, బాబ్ ఫినషరుల్ ఇల్మ్ , హదీస్ 1763, మక్తతబతుర్రషిద్ నాష్రూన్ రియాజ్ 2003)

నేటి రోజులలో కూడ అధిక ముసల్మానుల మస్జిద్‌లలో మనకు ఇవే కనిపిస్తున్నాయి.  కావున మనం నేడు చూస్తున్న ఈ పరిస్థితులు మనలను హెచ్చరిస్తున్నాయి. వాటిలో విపత్తులు తప్ప మరేవి లేవని తెల్పుచున్నాయి. అదే విధముగా నేను తెల్పినట్లుగా కేవలం జమాఅత్ యొక్క మస్జిద్‌ల మినారులను కూల్చివేయండి, వాటిని మస్జిద్‌లు అనకూడదు, ప్రార్థన స్థలాలు అని అంటారు. కావున వారి మెహ్‌రాబ్‌లను కూల్చివేయండి అని రెచ్చగొడుతుంటారు. ఇంతకు మించిన మరెలాంటి ధార్మిక సేవ ఉండదు. ఎలాంటి న్యాయబద్ధతను పాటించరు. మొత్తానికి ఈ అంశాలు అనగ మనం ఏ విధముగా స్వచ్ఛతతో మస్జిద్‌లయొక్క మరియు దేవుని దాసుల యొక్క హక్కులను చెల్లించాలి అని మనకు గుణపాఠంను నేర్పుతుంటాయి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఈ సూక్తులలో మొదటి సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: “ ఇస్లాం ధర్మం బహిర్గతముగా మరియు

బాహ్యారూపంగా బలహీనపడింది. ఆ వైభవం, కీర్తి ప్రతిష్టలు నేటి ఇస్లామీయ ప్రభుత్వాలకు లేవు. అంతేగాకుండా ముఖ్లిసీనా లహుద్దీన్‌లో నేర్పించబడిన ధార్మికపరమైన ఆంశపు ఆదర్శం మనకు ఎక్కడ కనిపించడం లేదు.

ఇస్లాం ధర్మం అంతర్గతముగా కూడ చాలా బలహీనపడింది. ఇస్లాంపై భౌతికదాడులు చేయువారు ఇస్లాంను నామరూపాలు లేకుండా చేయాలని చూస్తున్నారు. వారి దృష్టిలో ముసల్మానులు కుక్కలు మరియు పందుల కంటే హీనులుగా ఉన్నారు. ఇస్లాంను నాశనం చేసి ముసల్మానులను అంతమొందించడమే వారి లక్ష్యం మరియు సంకల్పం.......

నేడు దైవ గ్రంథం లేకుండా అతని సహాయ సహకారాలు మరియు స్పష్టమైన సంకేతాలు లేకుండా వారిని ఎదురించడం సాధ్యం కానిపని. అందుకే ఈ కార్యక్రమము కోసం అల్లాహ్ తాలా తన హస్తాలతో ఈ పరంపరను స్థాపించాడు. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 450, ఎడిషన్ 1984)

ఇలాంటి పరిస్థితులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించు మనమే మన పరిస్థితులను చక్కదిద్దుకోకుండా, బైఅత్ హక్కును నెరవేర్చకుండా, పవిత్ర ఖుర్ఆన్‌బోధనలకు అనుగుణముగా నడుచుకోకుండ, తమ వ్యవహారశైలిపై ఎల్లప్పుడు దృష్టిని కేంద్రీకరించకుండ ఉన్నచో నేటి కాలంలో ఇస్లాం పునరుద్ధరణ కోసం మరియు ఇస్లాం కోల్పోయిన పునర్ :వైభవాన్ని తీసుకరావడం కోసం తమ బైఅత్ హక్కును చెల్లించువారిలో మనం పరిగణింపబడము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు పేర్కొన్న పరిస్థితులు చాలా భయంకరమైన పరిస్థితులు. నిజానికి కూడ అలాగే కనిపిస్తున్నాయి. నేడు మనం ప్రపంచీకులకు "మీరు ఇస్లాంను మరియు ముసల్మానులను చాలా హీనముగా చూస్తున్నారు. పైగా మీ దృష్టిలో ముసల్మానులు జంతువుల కంటే చులకనగా చూస్తున్నారు. కాని గుర్తుంచుకోండి. వీరిని అనుసరిస్తూ, వీరి బోధనలకు అనుగుణముగా ఆచరించినప్పుడే ప్రపంచ జీవన మనుగడ కొనసాగుతుంది" అని చెప్పాలి. కావున పూర్తి ఆత్మవిశ్వాసంతో, అల్లాహ్ తాలా అనుగ్రహంతో అతని ముందు మోకరిల్లుతూ, అతని సహాయాన్ని కోరుతూ ప్రపంచ మార్గదర్శనపు కార్యక్రమమును చేపట్టాలి.

కొందరు యువకులు ప్రశ్నిస్తుంటారు. మనలను హేళన చేయువారిని మనం ఏ విధముగా ఎదుర్కొగలము? అని ఒక యువకుడు ప్రశ్నించాడు. అతనికి కూడ నేను ఇదే చెప్పాను. ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోండి, నేటి ప్రపంచ జీవన మనుగడ మన చేతిలోనే ఉన్నదనే నమ్మకాన్ని పెంచుకోండి. ఎందుకనగా ఈ ప్రపంచానికి జీవితాన్ని ప్రసాదించడం కోసం మరియు ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చిన బోధనలను వ్యాపింపజేయుటకు అల్లాహ్ తాలా అవతరింప జేసినట్టి ఈ కాలపు మసీహ్ మౌవూద్ (అ) మరియు ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్య శిష్యున్ని మనం విశ్వసించాము. కావున నేటి వారితో అనుసంధానించ బడడంవలనే ఇహపరలోకాల శ్రేయస్సు ముడిపడి యున్నది. మీరు ఈ ప్రాపంచిక తళుకులు, బెళుకులను చూసి, అభివృద్ధిని చూసి మురిసిపోకండి, మరణించిన తరువాత పొందే జీవితమే నిజమైన జీవితము. అక్కడికి మానవుడు ఖాళీ చేతులతో వెళ్ళినచో అల్లాహ్ తాలా కోపగ్రస్తుడవుతాడు. ఆ తరువాత వారి పట్ల ఎలా వ్యవహరిస్తాడో అతడికే తెలియును అని మీరు ప్రపంచీకులకు తెలియజేయాలి. కాని అలా తెలియజేయుచున్నప్పుడు మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవసిన ముఖ్య విషయమేమనగా మన మాటలు, మన చేతలు కూడ ఆయా బోధనలకు అనుగుణముగా ఉండాలి. మన నమాజ్‌ల ప్రామాణికం కూడ ఉన్నతముగా ఉండాలి. మనం చెల్లించే దేవుని దాసుల హక్కుల ప్రామాణికం కూడ ఉన్నతముగా ఉండాలి. మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు మరల ఈ ఆంశంను గూర్చియే ముసల్మానులు మరియు ఇస్లాం యొక్క పరిస్థితులను గూర్చి వర్ణించు ఇలా తెలిపారు: " నేడు పిలువబడుచున్న ఇస్లాంలో చాలా మార్పులు వచ్చాయి. అని దుష్టస్వభావాలు అందులో కలిసిపోయాయి. " అనగా ఉన్నత సుగుణాలు ఎక్కడ కనిపించడం లేదు. "ముఖ్లిసీన లహుద్దీన్‌లో పేర్కొనబడిన స్వచ్ఛత ఆకాశంపైకి ఎగిరిపోయింది. అల్లాహ్ తాలాతో సత్యత, విధేయత, స్వచ్ఛత, అభిమానం, దేవునిపై నమ్మం వంటివన్నియు కనుమరుగైనాయి. అందుకే నేడు అల్లాహ్ తాలా మరల ఆ సుగుణాలను పునర్జీవింపజేయాలని నిశ్చయించుకున్నాడు. " (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 352-353, ఎడిషన్ 1984)

కావున ఇస్లాం యొక్క ఈ ధీన స్థితిని చక్కదిద్దుటకు అల్లాహ్ తాలా అవతరింపజేసిన అవతారుడితో మనం ముడిపడి యున్నందుకు మనం కృతజ్ఞతలు తెల్పుకోవలెను. ముస్లిమేతరులు, ఇస్లాం వ్యతిరేకులు ఇస్లాంపై దాడులు చేశారు. అంతేగాకుండా ఎంతో వైభవమైన ఇస్లాంను ధర్మమును హీనముగా అవమానముగా భావించసాగారు. ఇందుకు ముసల్మానుల నడవడికూడ ఒక కారణం. ఒకవేళ ముసల్మానులు దిగజారకుండ ఉండి ఉంటే శత్రువులు ఎన్నడు ఈ విధముగా ఇస్లాంపై దాడులు చేయుటకు సాహసించేవారు కాదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా నేడు మనమే అల్లాహ్ తాలాపట్ల చూపించే విధేయత యొక్క ప్రామాణికాన్ని స్థిరపర్చాలి. మనమే పూర్తి స్వచ్ఛతతో, విధేయతతో అల్లాహ్ తాలా ఆదేశాలను ఆచరించి చూపాలి. మనమే నలువైపుల ప్రేమాభిమానాలను విస్తరింపజేయాలి. విద్వేషాలను అంతమొందిచేలా చూడాలి. మనకే అల్లాహ్ తాలాపై పూర్తి విశ్వాసం నమ్మకం ఉండాలి. అన్నింటిని చక్కదిద్దేవాడు అల్లాహ్ తాలాయే. ఇస్లాంయే నేడు ప్రపంచంలో సంపూర్ణమైన మరియు విజయ పతాకాన్ని ఎగరవేయు ధర్మం. ఇందుకోసం మనం మన సర్వశక్తులను జోడిస్తూ కృషి చేయాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి సహాయాధికారులం కావాలి. ఇదే దైవేచ్ఛా. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అతడు అప్పగించిన బాధ్యతలు, అల్లాహ్ తాలా వారి (అ)తో చేసిన వాగ్దానాలు ఇన్షా అల్లాహ్ తప్పకుండా పూర్తిగావించబడుతాయి. మనం ఆయా కార్యక్రమాలలో భాగస్వాములైనచో అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందగలము. ఒకవేళ మనం ముందుకు రానిచో ఇతరులను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు సహాయం అందించుటకు పంపించును. మొత్తానికి ఈ కార్యములు పూర్తిగావించడుతాయి. కావున మనం మన స్థితిగతులను పరిశీలించుకోవాలి. ఎక్కడైతే లోపాలు, బలహీనతలు కనిపిస్తాయో అప్పుడే వాటిని దూరం చేసుకోవడానికి ప్రయత్నించాలి.

మనం దూరం చేసుకోవలసిన బలహీనతలను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: నేటి కాలంలో ప్రదర్శనకారితనం, కపటం, గర్వం వంటివి సాధారణమైపోయాయి. అహం తనకు తానే సర్వస్వమని భావించడం, గర్వం, పొగరు, కొంటెతనం వంటి దుర్గుణాలు అధికమైపోయాయి. ముఖ్లిసీన లహుద్దీన్ వంటి ఎన్నో ఉత్తమ గుణాలు ఆకాశంపైకి ఎగిరిపోయాయి. (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 353, అనుబంధం) నమ్మకం, ప్రణాళికలు వంటివి అంతరించి పోయాయి. అందుకే దేవుడు వాటిని మరల విత్తాలని చూస్తున్నాడు.

మొత్తానికి వారు (అ) ఇలా తెలిపారు. నేడు చెడులక్షణాలన్ని అధిక మయ్యై పోయాయి. మంచి లక్షణాలు అంతమైపోయాయి. కాని అల్లాహ్ తాలా తన దాసులను కరుణించువాడు. అతడు ఎన్నడు దాసులను వృధా చేయాలని కోరుకోడు. అందుకే అతడు మంచి లక్షణాలు అభివృద్ధి చెందింపజేయాలని, చెడు లక్షణాలను నిర్మూలించాలని సంకల్పించుకున్నాడు. కావున మనలో ప్రతి ఒక్కరు మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆశయ సాధనాన్ని నేరవేర్చుటకై మన వంతు బాధ్యతలను నెరవేరుస్తున్నామా? చెడు లక్షణాలను అంతం చేయుటకు కృషి చేస్తున్నామా? సద్గుణములను అలవర్చుకొనుటకు మనం పూర్తి స్థాయిలో ప్రయత్నిస్తున్నామా? నమాజ్‌ల ప్రామాణికాన్ని పొందుటకు మనం సర్వశక్తులను వెచ్చిస్తూ ప్రయత్నిస్తున్నామా? అని తమ తమను తాము పరిశీలించుకోవాలి.

సత్కార్యములను ఆచరించు భాగ్యము కూడ అల్లాహ్ తాలా కృప వలనే లభిస్తుంది. నమాజ్‌ల ద్వారా లభించునట్టి అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలను పొందుటకు ఒకవేళ మనం సాయశక్తుల ప్రయత్నించకుండా, అల్లాహ్ ప్రీతిని పొందుటకు చేయునట్టి ప్రార్థనలు చేయకుండా, కేవలం మనం మన కోరికలను తీర్చుకోవడం కోసం, వాటిద్వారా సంతృప్తి చెందడం కోసం సాయశక్తుల ప్రయత్నిస్తున్నచో మన ప్రయత్నాలన్నియు వ్యర్థమే. లేదా ఆయా ప్రయత్నాలన్నియు అప్రయోజనమే. అందుకే చాలా క్షుణ్ణముగా పరిశీలించుకోవలసి ఉన్నది. చాలా ఎక్కువగా ఇస్తఘ్‌ఫార్‌లను పఠించవలసి యున్నది. అల్లాహ్ తాలా ప్రీతి కొరకే నిరంతరం మనం మన ఆచరణలు కొనసాగించవలసి యున్నది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " ఆచరణలకు స్వచ్ఛతయే నిబంధన. అందుకే ముఖ్లిసీన లహుద్దీన్ అని తెల్పబడమైనది. దైవాంశ సంబోధితులలోనే ఈ స్వచ్ఛత ఉంటుంది. " మరల ఇలా తెలిపారు. " ....బాగా గుర్తుంచుకోనుము. ఎవరైతే దేవుని దాసులైపోతారో దేవుడు కూడ వారి మిత్రుడైపోతాడు. " (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 354-355, ఎడిషన్ 1984)

అందుకే ఈ ఉపాయంను అలవర్చుకోవలసి యున్నది. మనం అల్లాహ్ తాలా హక్కులను సరిగా చెల్లించము. పైగా అల్లాహ్ తాలా మా దుఆలను ఆలకించడం లేదని అంటూ ఉంటాము. కొందరు ఇలాంటి ఫిర్యాదులు చేస్తుంటారు. తమను తాము పరిశీలించుకోని చూడండి. మనం స్థాయి మేరకు అల్లాహ్ తాలా

హక్కులను చెల్లిస్తున్నామో చూసుకోండి. అల్లాహ్ తాలా దయాళుడు. మన అసంఖ్యా తప్పిదాల తరువాత కూడ అతడు మనకు అనుగ్రహిస్తూనే ఉంటాడు. అందుకే మనం అల్లాహ్ తాలా హక్కులను ఏ విధముగా చెల్లించాలి అనే అంశంపై దృష్టిని కేంద్రీకరించాలి. అల్లాహ్ తాలా యొక్క అత్యంత ముఖ్యమైన హక్కు అతనిని ప్రార్థించడం. మనం నిర్మించుకున్న మస్జిద్ యొక్క హక్కును చెల్లించడం. అందులో స్వచ్ఛతతో నమాజ్ చేయడం కోసం రావడం.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ అంశాల వైపు శ్రద్ధను కల్పిస్తూ ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా ఇలా అన్నాడు. " నేను ఆరాధించడం కోసమే మనషులను, జిన్నాతులను సృష్టించాను. కావున వ్యక్తి గత అభిమానం లేనిదే ఈ ఆరాధనలు మరియు ఆ సర్వోశ్చితాధికారి ముందు శాశ్వత విధేయతతో నిలబడడం సాధ్యంకాదు. అభిమానం అనేది ఏకపక్ష అభిమానం కాదు. దేవుని మరియు దాసుని అభిమానం రెండు అని అర్థం. చనిపోవు వ్యక్తిపై పిడుగుపాటున పడే విద్యుత్తులాంటిది. మానవునిలో నుండి ఏ సమయంలోనైతే ఆ విద్యుత్తు ఉత్పన్న మవుతుందో ఆ సమయంలోనే మానవ బలహీనతలన్నింటిని అది కాల్చి బూడిదను చేస్తుంది. ఆ తరువాత ఇరువురు కలిసి ఆధ్యాత్మికతను ఆధీనపర్చుకుంటారు. " (జమీమా బరాహీనే అహ్మదియ్య భాగం 5, రూహాని ఖజాయిన్ సంపుటి 21, పుట 217-218)

అందుకే ఒక నిరంతర ఏకాగ్రతతో, క్రమబద్ధమైన శ్రద్ధతో నమాజ్‌లను సల్పుకుంటూ ఉండాలి. అల్లాహ్ తాలాతో అభిమానం ఏర్పడినప్పుడే ఇది సాధ్యమవుతుంది. మరొకరికి చోటు దక్కన్నంతగా అభిమానం ఏర్పడవలెను. అప్పుడే అల్లాహ్ తాలా అభిమానం మరియు మానవునికి అల్లాహ్‌తో ఉన్న అభిమానం, దాసునికి అల్లాహ్ తాలాతో ఉన్న అభిమానం ఒక పరివర్తనాన్ని సృష్టించు ఫలితాలను తెస్తుంది.

కావున ఎవరైతే కొద్దిపాటి దుఆలు చేసి అలసిపోతారో, లేక ఎవరైతే దుఆల తత్వంను తెలుసుకోవాలని ప్రయత్నిస్తారో, ఎవరైతే అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని ఏర్పర్చుకోవాలని చూస్తారో వారందరు ఈ అంశాన్ని దృష్టియందుంచుకోవాలి.

కేవలం అవసరం ఉన్నప్పుడే అతనిని యాచించడానికి వెళ్ళకూడదు. నిజానికి అల్లాహ్ తాలాతో ఒక వ్యక్తి గత అనుబంధాన్ని పెంచుకోవాలి. అప్పుడే అల్లాహ్ తాలా అట్టి వ్యక్తిని ఆధరిస్తాడు. అందుకోసం అల్లాహ్ మరియు అతని ప్రవక్త యొక్క ఆదేశాలను సంపూర్ణ స్థాయిలో ఆచరించుటకు ప్రయత్నించాలి. అల్లాహ్ ప్రవక్తను అభిమానించడం కూడ తప్పనిసరి. అభిమానంతో విధేయతను కనబర్చాలి. అప్పుడే అల్లాహ్ తాలా యొక్క ఆధరణ బహిర్గత మవుతుంది. ఎప్పుడైతే ఈ రెండు అభిమానాలు ఏకమవుతాయో అప్పుడు ముందుగా తెల్పినట్లుగా మానవుని ఊహకు అందని విధముగా అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాల వర్షం కురుస్తుంది.

మరల హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " వమా ఖలఖ్తుల్ జిన్న వల్ ఇన్‌స ఇల్లా లియఅబుదూన్ అని అల్లాహ్ తెల్పినట్లుగా మానవుడు స్వాభావికముగా అల్లాహ్ తాలా కొరకే పుట్టించబడ్డాడు కావున అందుకే అల్లాహ్ తాలా మానవుని స్వభావంలో తనకోసం ఎంతో కొంత కేటాయించుకున్నాడు. అంత్యంత గోప్యమైన కారకాల ద్వారా మానవున్ని తనకోసం పుట్టించుకున్నాడు. దీని ద్వారా తెలియునదేమనగా, "మీరు అల్లాహ్ తాలాను ఆరాధించండి" అని అల్లాహ్ తాలా మీ జన్మయొక్క ముఖ్యోద్దేశంను నిర్ణయించాడు. కాని ఎవరైతే తమ జన్మ ముఖ్యోద్దేశాన్ని మరియు స్వాభావిక లక్ష్యాన్ని వదిలిపెట్టి జంతువుల జీవన లక్ష్యము వలే కేవలం త్రాగడం, తినడం, నిద్రపోవడాన్ని లక్ష్యముగా భావించువారు దేవుని అనుగ్రహాల నుండి వైదొల్గుతారు. అలాంటివారి బాధ్యతను అల్లాహ్ తాలా చేపట్టడు. మా ఖలఖ్తుల్ జిన్న ఇల్ ఇన్‌స ఇల్లా లి యఅబుదూన్‌ను విశ్వసించి తమ జీవన విధానాన్ని మర్చుకోవడమే బాధ్యతయుతమైన జీవితం అనబడుతుంది. " అనగా పూర్తి స్థాయిలో వాటిని తూచ తప్పక పాటించాలి. ఆరాధననే తమ లక్ష్యముగా, ఉద్దేశముగా మల్చుకోవాలి. మరల ఇలా తెలిపారు. "మరణం గూర్చి ఎవరికి తెలియదు. .......... మీరు అర్థం చేసుకోవలసిన విషయమేనగా, మిమ్ములను పుట్టించడంలో దేవుని అంతర్యమేమనగా మీరు అతనినే ఆరాధించండి. మీరు అతనికే అంకితమైపోండి. ప్రాపంచికత మీ జీవన లక్ష్యము కారాదు. "

మరల ఇలా తెలిపారు. " అందుకే నేను పదే పదే ఈ విషయాన్ని మీకు గుర్తుచేస్తున్నాను. నా దృష్టిలో మానవుడు ఈ లక్ష్యము కొరకే సృష్టించబడ్డాడు. కాని ఈ లక్ష్యము నుండే అతడు దూరంగా ఉన్నాడు. " మరల తెలిపారు. " మీరు ప్రాపంచిక వ్యవహారాలను విడిచిపెట్టండి, భార్య పిల్లల నుండి వేరుగా ఉండండి, అడువులకు గాని లేదా కొండచర్యలలోకి గాని వెళ్ళండి అని నేను మీకు తెల్పడం లేదు. ఇందుకు ఇస్లాం కూడ అనుమతించదు. " ప్రాపంచిక వ్యాపారాలు కూడ చేసుకోండి, భార్య పిల్లల హక్కులను చెల్లించండి. ఇదే ఇస్లామీయ బోధనలు. మరల ఇలా తెలిపారు. "సన్యాసం ఇస్లాం యొక్క ఉద్దేశం కాదు. ఇస్లాం మానవున్ని చురుకుగా, తెలివిగా, జాగ్రతగా ఉండాలని చెబుతుంది. అందుకే నేను మీకు తెల్పునదేమనగా, మీరు మీ వ్యాపారాలు చేసుకోండి. హదీస్‌లలో ఇలా గలదు. ఎవరి వద్దనైతే భూమి ఉంటుందో వారు దానిని విడిచి పెట్టకూడదు. దానిని గూర్చి కూడ ప్రశ్నించడం జరుగుతుంది. కావున ఎవరైన ఈ విషయాన్ని ఆధారం చేసుకోని ప్రాపంచిక వ్యవహారాలను వదిలివేయువారు తప్పు చేస్తున్నారని ఆలోచించకండి. వాస్తవమేమనగా మీరు చేస్తున్న వ్యాపారంలో దేవుని ప్రీతి, సంతృప్తి ఉన్నదో లేదో చూసుకోండి. అతని సంకల్పాన్ని దాటి మీ లక్ష్యాలకు, మనోవాంచలకు ప్రాధాన్యతను ఇవ్వకండి." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 181-184, ఎడిషన్ 1984)

మొత్తానికి చాలా ఆలోచించే, అవగాహనను పెంచుకునే స్థానమిది. ఇప్పుడు ఈ విషయాన్ని చాలా బాధతో తెలిపారు. నేను పదే పదే ఈ విషయం వైపు శ్రద్ధను కల్పిస్తున్నాను. మీ జీవిత లక్ష్యము ఏమిటో మీరు మర్చిపోకండి. ఒకవేళ మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరినట్లు వాగ్దానం చేసి, మన జీవిత లక్ష్యాన్ని మర్చిపోయినచో మన బైఅత్ నిష్ప్రయోజనమైనది. మన పదాలు అర్థరహితమైనవే అగును. కావున ప్రతి అహ్మదీయుడు చాలా లోతుగా ఆలోచించాలి. ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఒక్క రోజులో ఎంత సమయాన్ని అల్లాహ్ తాలా కొరకు కేటాయిస్తున్నాయు? అని చూసుకోవాలి. కొన్ని నిమిషాలు నమాజ్ చేసుకొని, అది కూడ కొంత అర్థం చేసుకొని, మరికొంత అర్థం చేసుకోకుండానే చదివినచో మన జీవిత లక్ష్యము నెరవేరుతుందా?.

అల్లాహ్ తాలా మనలను ప్రాపంచిక పనుల నుండి అడ్డుకోవడం లేదు. పైగా ఒక నిజమైన విశ్వాసుడితో అతని పనులలో, అతని వ్యాపారములలో, అతని వృత్తిలో, అతని వ్యవసాయంలో అతడు ఉన్నత ప్రామాణికాన్ని చేరుకోవాలని ఆశిస్తాడు. కాకపోతే దానికి తోడుగా మీరు మీ ప్రాపంచిక వ్యవహారాలలో పడి మీ జీవిత లక్ష్యాన్ని మర్చిపోకూడదు, మీ నమాజ్‌లను కాపాడుకోండి అని గుర్తుచేస్తున్నాడు. మస్జిద్ నిర్మించినచో దాని బాహ్య సౌందర్యమును చూసి మురిసిపోకూడదు. దాని నిజమైన సౌందర్యము భక్తితో నమాజ్ సల్పువారి వలన ఏర్పడుతుంది. కావున వాటిని పట్టించుకోండి. నిష్టాపరతను అలవర్చుకోండి. నిష్టాపరత ప్రామాణికాన్ని పొందుటకు కృషి చేయుము. వీటిని సాధించినప్పుడే మీరు నిజమైన భక్తులు అనబడుతారు. మరల అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. నిజమైన భక్తుల పని ఏమిటనగా వారు అంతర్గత బహిర్గతల పరిశుభ్రతలను పాటిస్తారు. అందుకే నమాజ్ సల్పువారికి మీ దుస్తువులను శుభ్రముగా ఉంచుకోండి, ప్రతీ నమాజ్‌కు ముందు వజూ చేసుకోండి అనే ఒక సాధారణమైన ఆదేశం గలదు. ఎందుకనగా బాహ్య పరిశుభ్రత వలన మనస్సుపై కూడ ప్రభావం పడుతుంది. వజూ వలన మానవుడు నూతన ఉత్సాహంను పొందుతాడు. నమాజ్‌లో ఏకాగ్రత ఏర్పడుతుంది.

మరల నమాజ్‌తో పాటు మరొక అదేశం గలదు. అనగా తినండి, త్రాగండి కాని వృధా చేయకండి. దీని అర్థమేమనగా అవసరం ఉన్నంతగా భోజనం చేయండి అని అంటారు. ఒక విశ్వాసి ఎప్పుడు మిత భోజనం చేస్తుంటాడు. అతని మిత భోజనమే అతని ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ప్రార్థనలు కూడ సరిగా చేయగలడు. కాని రెండవ అర్థమేమనగా, నిజమైన విశ్వాసుడి జీవిత లక్ష్యము కేవలం తినడం, త్రాగడం, నిద్రపోవడం కాదు. అల్లాహ్ తాలా ఈ అలవాట్లను జంతువుల లక్ష్యముగా పేర్కొన్నాడు. ఇప్పుడే నేను కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాన్ని చదివి వినిపించాను. అందులో కూడ వారు(అ) ఈ విషయాన్ని వివరించారు. ఇది జంతువుల పని. దీనిని ఇంకా వివరముగా తెల్పదలచినచో కేవలం ప్రాపంచిక వస్తువులు మరియు ఆకాంక్షల కొరకు తాపత్రయపడకుము.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

మీ జీవిత లక్ష్యాన్ని గూర్చి తెలుసుకొనుము. ఒక నిజమైన దాసుడు నిస్సంకోచముగా ప్రాపంచిక పనులు చేస్తుంటాడు. కాని స్పృహ కోల్పోవునంతగా అందులో మునిగిపోడు. అనగా నమాజ్ సమయమైనది. నేను నమాజ్‌ను సల్పాలి అనే విషయాన్ని మర్చిపోడు. నమాజ్ సమయానికి ఇప్పుడు ప్రాపంచిక పనులను ముగించాలి, నేను అల్లాహ్ సన్నిధిలో మోకరిల్లాలి, అల్లాహ్ తాలా హక్కును నెరవేరుస్తూ నమాజ్‌ను చదవాలి అనే ద్యాసలోనే ఉంటాడు. అంతేగాని త్వరత్వరగా చదవడు. అర్థం చేసుకుంటూ చదువుతాడు. అంతేగాకా బాహ్య పరిశుభ్రత మరియు పరిశుభ్రమైన వస్త్రాలను ధరించి మనస్సును కూడ నిష్టాపరతతో నింపుతాడు.

మరల అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. నిశ్చయముగా మీకు అన్నపానియాలకు అనుమతి ఉన్నది. ప్రతి పరిశుభ్రమైనది, స్వచ్ఛమైనది మీ కోసం అనుమతించబడింది. ఏర్పాటు చేయబడింది. మీకు వ్యాపారాలు చేసుకోవడానికి, మీ వృత్తులను మీరు కొనసాగించడానికి అనుమతి ఉన్నది. కాని ఒకవేళ ఇవన్నియు నిన్ను అల్లాహ్‌ను ఆరాధించకుండా అడ్డుకున్నచో, మస్జిద్‌కు వెళ్ళాలి, నమాజ్ చేయాలనే విషయాన్ని మర్చిపోవునట్లు చేస్తున్నచో అది అసంజసమైనది. ఇలాంటి అసంజసమైన వాటిని అల్లాహ్ ఇష్టపడడు. ప్రజలు ఈ 5 పూటల నమాజ్‌లు ఎందుకు విధిగావించ బడ్డాయి అని అడుగుతుంటారు. నేటి రోజులలో ఇది చాలా కష్టమైనపని. మానవుడు తన పనులలో నుండి సమయాన్ని కేటాయించి ఎలా 5 పూటల నమాజ్‌లను చదువుతాడు. కాని అల్లాహ్ తాలా మాత్రం ఇది కష్టతరమైన పనికాదు. మీరు కేవలం ప్రాపంచిక విషయాలను గూర్చి చింతించడం, దేవున్ని మర్చిపోవడమే సరైనది కాదు. మరల ఈ అలవాటే మిమ్ములను నెమ్మది నెమ్మదిగా అల్లాహ్ తాలా నుండి దూరం చేస్తుంది. ఒక్కసారి అల్లాహ్ తాలా తన అయిష్టాన్ని ఏ మానవునిపైన చూపినచో అట్టి మానవుడు ఎందుకు పనికిరాకుండా పోతాడు. చెప్పుకోవడానికి నేను ముసల్మానుడిని, అహ్మదీయుడిని, నేను నేటి కాలపు ఇమాం బైఅత్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం చేశాను అని చెప్పుకుంటా తిరిగినా పర్వాలేదు అతని నడవడిక అతనిని అల్లాహ్ తాలా అయిష్టానికి కారణమవుతాయి. అందుకే అల్లాహ్ తాలా ఎంతో మధ్యస్థమైన బోధనలను నేర్పించాడు. అనగా ప్రాపంచిక కార్యకలాపాలను కొనసాగించుము, కాని ధర్మంను ఎల్లప్పుడు ముందుంచుకొనుము. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యంను వహించకుము. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చువారే నిజమైన విశ్వాసులు. ఒక మానవుడు వాస్తవరూపంలో ధర్మమునకు ప్రాపంచికపై ప్రాధాన్యతనిచ్చినప్పుడు అల్లాహ్ తాలా అతని కొరకు సిరిసంపదలను అందించుటకు నూతన మార్గాలను తెరుచును. అతని పనులలో శుభములను కల్పించును. కావున ఎవరైతే అల్లాహ్ తాలా ఆదేశాలనుసారంగా నడుచుకుంటారో, తమ జీవితాన్ని అల్లాహ్ తాలా ప్రీతికి అనుగుణముగా మల్చుకుంటారో, తమ ప్రార్థనల ప్రామాణికాన్ని పొందుటకు ప్రయత్నిస్తారో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అతని ప్రాపంచిక అవసరాలన్ని తీర్చబడుతాయి. ఆం ప్రాపంచిక పరమైన అత్యాశలు కూడ పెరుగుతుంటాయి. ఒకవేళ ఈ అత్యాశలు పెరిగినచో అవి అగ్నిని పోలినట్లుండును. పైగా ఎన్నటికి చల్లారదు. ఒకవేళ మానవుడు ధర్మంపై స్థిరముగా ఉన్నచో ప్రాపంచిక అత్యాశలు అతనిలో ఎన్నడు కలుగవు. ఎందుకనగా ఆ అగ్ని ఎన్నడు చల్లారని అగ్నిని పోలి ఉ ంటుంది. మానవుడు అందులో కాలి బూడిదైపోతాడు. శాశ్వతమైన జీవితంగా పేర్కొనబడే పరలోకంలో చివరికి ఏమియును దక్కదు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: అల్లాహ్ మరియు ప్రళయ దినమును విశ్వసించువారే అల్లాహ్ యొక్క మస్జిద్‌లను జనావాసాలుగా తీర్చిదిద్దుతారు. కావున మస్జిద్‌లను జనావాసాలుగా తీర్చిదిద్దేవారిలో మనం కూడ చేరాలి. ఒక నమాజ్ నుండి మరొక నమాజ్ వరకు ఎదురుచూస్తుండడమే మస్జిద్‌ను జనావాసాలుగా తీర్చిదిద్దేవారి గుర్తులు.

(సునన్ తిర్మిజి, అబువాబుల్ జ్జహద్, బాబ్ మా జాఅ ఫిల్ బహుబ్బి ఫిల్లాహి హదీస్ 2391, అబువాబుల్ ఈమాన్ బాబ్ మాజా ఫిల్ హుర్మతు స్సలాతు, హదీస్ 2617)

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

ఎప్పుడు సమయమవుతుంది?. ఎప్పుడు నమాజ్‌కు వెళ్ళాలి? అని చూడడం. ఇది మస్జిద్ నిర్మాణం యొక్క ముఖ్యోద్దేశం. దానిని జనావాసాలుగా తీర్చిదిద్దాలి. ఏ విధముగా జనావాసాలుగా తీర్చిదిద్దాలి?. ఇప్పుడు ఇక్కడ ఈ మస్జిద్‌ను నిర్మించిన తరువాత ఇక్కడ ఉండేవారు దీనిని జనావాసాలుగా తీర్చిదిద్దాలి. అల్లాహ్ తాలా అనుగ్రహాలను ఆకర్షించుటకు, తమను తాము సంస్కరించుకొనుటకు, తమ సంతానాన్ని అల్లాహ్ తాలాతో అనుబంధించడానికి ఇదొక్కటే మార్గం. లేనిచో నేటి కాలపు ప్రాపంచిక తళుకులు బెళుకులు మన సంతానాన్ని ధర్మం నుండి దూరంగా తీసుకెళ్ళుతాయి. బాల్యం నుండే వారిని మస్జిద్‌కు అలవాడు చేయాలి. ధర్మం యొక్క ప్రాధాన్యతను గూర్చి తెలపాలి. ఇది తల్లిదండ్రుల బాధ్యత. దీనితో పాటు గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, నేను ముందుగా తెల్పినట్లుగా మస్జిద్ నిర్మించిన తరువాత నేటి ప్రారంభోత్సవం ద్వారా జమాఅత్ పరిచయం ఎక్కువగా విస్తరిస్తుంది. మస్జిద్ మరియు ఇస్లాంను గూర్చి ప్రచారం జరుగుతుంది. ప్రచారపు మార్గాలు తెరుచుకుంటాయి. పరిచయాలు పెరుగుతాయి. వాటి నుండి ప్రయోజనాన్ని పొందుతూ ఇస్లాం మరియు అహ్మదియ్యత్ యొక్క సందేశాన్ని చేరవేయడం ప్రతి అహ్మదీయుడి బాధ్యత.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: నేటి కాలంలో మన జమాఅత్‌కు మస్జిద్‌ల ఆవశ్యకత చాలా ఎక్కువగా ఉన్నది. ఇది దేవుని గృహము. ఏ గ్రామములోనైన, ఏ నగరంలోనైన మన మస్జిద్‌ను నిర్మించినచో జమాఅత్ అభివృద్ధికి పునాది పడిందని అర్థం చేసుకోండి. ..... కాని" తెలిపారు. " మస్జిద్ నిర్మాణంలో పూర్తి స్వచ్ఛతయే సంకల్పమై ఉండాలి. కేవలం అల్లాహ్ కొరకే నిర్మించాలి. " (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 119, ఎడిషన్ 1984)

మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా మస్జిద్ వలన జమాఅత్ అభివృద్ధి పునాది పడుతుంది. ఒకవేళ ఇక్కడి అహ్మదీయులు స్వచ్ఛతతో ఈ నిర్మాణం చేపట్టినచో, నమాజ్‌లు ప్రామాణికంగా చేసినచో ఇన్షా అల్లాహ్ ఇక్కడ కూడ జమాఅత్ అభివృద్ధికి పునాది పడిందని తెలుసుకోండి. కావున మీ నమాజ్‌ల మరియు మీ స్వచ్ఛతల ప్రామాణికాన్ని పెంచుకుంటూ పోండి. మీ సంతానానికి కూడ ఈ స్వచ్ఛత మరియు దుఆల ప్రాధాన్యతలను గూర్చి నమాజ్‌ల ప్రాముఖ్యతను గూర్చి తెల్పుతూ పోండి. అప్పుడే ఈ ప్రాపంచిక లోబి నుండి కూడ ఒక పరివర్తనాన్ని మనం చూడగల్గుతాము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " మస్జిద్‌ల సౌందర్యం నిర్మాణాలపై ఆధారపడి ఉండదు. స్వచ్ఛతతో నమాజ్ సల్పే నమాజీలపై ఆధారపడి ఉంటుంది. " (మల్ఫూజాత్, సంపుటి 8, పుట170, ఎడిషన్ 1984)

అల్లాహ్ తాలా అందరికి స్వచ్ఛతతో నమాజ్ సల్పే భాగ్యాన్ని, మస్జిద్‌లను జనావాసాలుగా తీర్చిదిద్దు భాగ్యాన్ని ప్రసాదించుగాకా!. అల్లాహ్ తాలా మన దుఆలను , మన ఆరాధనలను స్వీకరించుగాకా!. (ఆమీన్).

**127 వ జల్సా సాలానా (వార్షిక సభ) ఖాదియాన్**
**23, 24, 25 డిశంబర్ 2022 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్**

సయ్యిద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 127వ జల్సా సాలానా (వార్షిక సభ) ఖాదియాన్ కొరకు 23, 24, 25 డిశంబర్ 2022 (శుక్రవారం, శనివారము, ఆదివారము) తేదీలను ఆమోదించినారు. ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ పవిత్ర సభలో పాల్గొనుటకు సంకల్పించి సన్నాహాలు ప్రారంభించగలరు. ఈ ఆధ్యాత్మిక సభతో ప్రయోజనము పొందే అనుగ్రహము అల్లాహ్ మనందరికి కలిగించుగాక! ఈ వార్షిక మహా సభ అన్ని విధాలా విజయవంతమగుటకు, దీని ద్వారా సత్యవంతులు మార్గదర్శనము పొందాలని ప్రార్థనలు చేయగలరు. అల్లాహ్ మీకు ఉత్తమ ప్రతిఫలమందించు గాక!

**(నాజిర్ ఇస్లాహ్ విర్షాద్ దక్షిణ భారత దేశపు ఖాదియాన్)**

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

# జుమా ప్రసంగము

**నా బైఅత్ ద్వారా అల్లాహ్ తాలా మనస్ఫూర్తిగా అంగీకారంను కోరుకుంటున్నాడు. కావున ఎవరైతే నిండు మనస్సుతో నన్ను స్వీకరిస్తారో , తమ పాపముల నుండి నిజమైన ప్రాయశ్చిత్తంను చేసుకుంటారో అట్టివారి పాపాలను క్షమాప్రపూర్ణుడైన, కరుణామయుడైన అల్లాహ్ తప్పకుండా క్షమిస్తాడు. అప్పుడు అతడు తల్లి గర్భం నుండి జనించిన వారివలే భావించబడుతారు, దేవదూతలు వారిని సంరక్షిస్తుంటారు. (హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) )**

**ఈ ప్రపంచం మనలను కాపాడదు. మన భవిష్యత్తునుగాని, మన పిల్లల భవిష్యత్తును గాని సురక్షితముగా ఉండనివ్వదు. మనం లా ఇలాహా ఇల్లా ల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ అనే కలిమా యొక్క హక్కును నెరవేర్చినచో అల్లాహ్ తాలా మన వినమ్రతతో కూడిన దుఆల వలన మరియు మన సత్కార్యముల వలన ఈ ప్రపంచాన్ని కాపాడుతాడు.**

**ఏ వ్యక్తి అయితే నచ్చజెప్పినా వినకుండా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యతిరేకముగా దూషణలు చేస్తున్నచో అలాంటి వ్యక్తులతో మనం స్నేహపూర్వక హస్తమును ముందుకు కొనసాగించలేము. ఏ అహ్మదీయుని పౌరుషం కూడ ఇట్టి చర్యను భరించదు.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 14 అక్టోబర్ 2022, (14 ఇఖాఅ 1401 హి.శ) తేదిన మస్జిద్ బైతుర్రహ్మాన్, మేరిలాండ్ అమెరికాలో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ-
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ○ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ○
اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ○ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ○

అల్లాహ్ తాలా మీపై గొప్ప ఉపకారాన్ని చూపాడు. అహ్మదియ్యా జమాఅత్‌పై గొప్ప ఉపకారాన్ని చూపాడు. ఇక్కడికి ఈ దేశానికి వచ్చేవారిపై గొప్ప ఉపకారాన్ని చూపాడు. అతడు మీకు అ అభివృద్ధి చెందిన దేశానికి వచ్చే అవకాశాన్ని కల్పించాడు. ప్రత్యేకించి గత కొన్ని సంవత్సరాలుగా పాకిస్తాన్ నుండి చాలా మంది అహ్మదీయులు ఇక్కడికి వచ్చారు. నేడు కూడ వస్తున్నారు. పాకిస్తాన్ నుండి ప్రస్థానం చేసి రావడానికి గల కారణం అక్కడి అహ్మదీయుల పరిస్థితులను రోజురోజుకు కఠినతరం చేస్తూ పోతున్నారు. అందువలన అక్కడ జీవించడం చాలా కష్టతరమవుతుంది. ఈ కారణంగా అహ్మదీములు ఇక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపాలి. వారు చాలా మంది పీడిత అహ్మదీయులకు తమ దేశంలో జీవించడానికి చోటునిచ్చారు. కాని అహ్మదీయులపై అల్లాహ్ చేసిన అన్నింటికన్న గొప్ప ఉపకారం ఏమిటనగా, అతడు మనకు నేటి కాలపు ఇమాంను మరియు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్య శిష్యుడిని విశ్వసించు భాగ్యమును కల్పించాడు.

కావున ఇందుకు కూడ మనం అల్లాహ్ తాలాకు ఎన్ని కృతజ్ఞతలు తెల్పుకున్నా తక్కువే అవుతాయి. అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పడం అనగా మనం అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోవడం. అల్లాహ్ తాలాయొక్క ప్రార్థనల హక్కులను చెల్లించువారము కావలెను. మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ హక్కును నెరవేర్చినప్పుడు ఇది మనకు సాధ్యమవుతుంది. ఎందుకనగా నేటికాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే మన మార్గదర్శకులు. వారు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణుల ప్రకారం ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలకు అనుగుణముగా మనలను నడిపిస్తారు.

కావున నేడి నిజమైన ఇస్లాం బోధనలను మనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారానే లభిస్తాయనే విషయాన్ని ప్రతి ఒక్క అహ్మదీయుడు గుర్తుంచుకోవాలి. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక్కరికే అల్లాహ్ నేటి కాలంలో ఖుర్ఆన్ కరీం యొక్క విజ్ఞానంను, వివేకమును అనుగ్రహించాడు. దానికితోడుగా నిజమైన ఇస్లాం పరిజ్ఞానాన్ని కల్పించాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యమైన అభిమానులు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బోధనలు మరియు వారి సాంప్రదాయం ప్రకారం తమ జమాఅత్ సభ్యులకు శిక్షణను ఇవ్వాలని ఆశిస్తున్నారు. కావున మనం నిజమైన ముసల్మానులుగా పరివర్తనం చెందడం కోసం నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను మాత్రమే అనుసరించాలి. వారు (అ) తెల్పిన విధానాలకు అనుగుణముగానే మన జీవితాలను చక్కదిద్దుకోవాలి. మన విశ్వాసాలను పటిష్టం చేసుకోవాలి. వారి (అ) అవతరణ పట్ల విశ్వాసాన్ని నమ్మకాన్ని సంపూర్ణం చేసుకోవాలి. వారిని న్యాయనిర్ణేతగా, ధర్మపాలకుడిగా ఆమోదించవలెను. నేడు వారు (అ) నేర్పించిన విధానాలను అనుసరించియే మానవుడు ఇస్లాం యొక్క నిజమైన బోధనలకు అనుగుణముగా నడువగల్గుతాడు అనే నమ్మకాన్ని కూడ పెంచుకోవాలి.

ఈ క్రమంలోనే హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమపై సంపూర్ణ విశ్వాసాన్ని, నమ్మకాన్ని కల్గిఉండాలని తమ బైఅత్ చేసినవారికి హితోపదేశం చేస్తూ ఇలా తెలిపారు. " విశ్వసించు వ్యక్తి తన విశ్వాస స్థాయి నుండి నమ్మకం మరియు వివేక స్థాయిల వరకు అభివృద్ధి చెందాలి. " కేవలం విశ్వసించడంతో సరిపోదు. ఆ తరువాత నమ్మకం కలగాలి. ఆ తరువాత వివేకవంతులు కావాలి. ఎందుకనగా మనం బైఅత్ చేస్తున్నాము. " అంతేగాని తరువాత వారు అపోహలకు గురి కాకూడదు. " అంతేగాని మనస్సులో ఎలాంటి సంకోచాలు ఏర్పడకూడదు. ఇలా ఎందుకు జరిగింది? ఇలా ఎందుకు జరుగుతుంది? అనే ప్రశ్నలు తలెత్తకూడదు. తెలిపారు. " గుర్తుంచుకోవలసిన విషయమేమనగా అపోహలు ప్రయోజనాన్ని చేకూర్చవు. అల్లాహ్ తాలా స్వయముగా తెల్పుచున్నాడు. ఇన్న జ్జన్న లా యుఘ్ని మనల్ హఖ్ఖి షైయిఅన్ (యూనూస్:37)" నిశ్చయముగా అపోహలు సత్యం వలే ప్రయోజనాన్ని కల్గించలేవు. "నమ్మకమే మానవున్ని గెలిపిస్తుంది. నమ్మకం లేనిచో నిష్ప్రయోజనమే. ఒకవేళ మానవుడు అన్ని విషయాలను అనుమానించడం ప్రారంభించినచో ఒక్క క్షణం కూడ ఈ ప్రపంచంలో ఉండలేడు." మరల తెలిపారు. " అతడు మంచినీటిని కూడ త్రాగలేడు. బహుశా అందులో విషం కలిసి ఉండవచ్చునని భయపడును. బయటి తిండి పదార్థాలను కూడ తినలేకుండ పోవచ్చును. అందులో ఏదైన వినాశనపు పదార్థాం ఉండవచ్చునని భావించును. అలాంటప్పుడు అతడు ఎలా జీవించగలడు." జీవించడం చాలా కష్టతరమవుతుంది. "ఇదొక సాధారణ ఉదాహరణ. ఇలాగే మానవుడు ఆధ్యాత్మిక విషయాలలో కూడ ప్రయోజనం పొందవచ్చును. " మరల తెలిపారు. " ఇప్పుడు మీరే ఆలోచించండి. మీ మనస్సును తీర్పు చెప్పమనండి. మీరు నా చేతిపై బైఅత్ చేసిన తరువాత, మీరు నన్ను మసీహ్ మౌవూద్‌గా, న్యాయనిర్ణేతగా, ధర్మబద్ధుడిగా విశ్వసించిన తరువాత మరేదైన వ్యవహారంలో, ఏదైన తీర్మాణంలో ఒకవేళ మీ మనస్సులో అనుమానం చోటు చేసుకున్నచో మీరుమీ విశ్వాసంను గూర్చి చింతించండి.

అనుమానాలు మరియు అపోహలతో నిండియున్న విశ్వాసం ఎలాంటి సత్ఫలితాలను ఇవ్వలేదు. కాని ఒకవేళ మీరు మసీహ్ మౌవూద్ నిజముగా న్యాయ నిర్ణేతయని స్వచ్ఛమైన మనస్సుతో స్వీకరించినచో అతని ఆదేశాలు మరియు తీర్మాణాల ముందు మీరు ఏమియు మాట్లాడకండి. వారి తీర్మాణాలను గౌరవించండి. తద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్రమైన ప్రవచనాలను గౌరవించిన వారిగా, కీర్తించిన వారిలో పరిగణించబడుదురు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సాక్ష్యం చాలును. అనగా అతడు మీ ఇమాం అగును. " అనగా అవతరించు మసీహ్ మౌవూద్ మీలో

నుండి మీకు ఇమాంగా నిలుచును. " వారు న్యాయనిర్ణేత, ధర్మబద్ధులు. ఒకవేళ ఈ సాక్ష్యంపై కూడ సంతృప్తి కలుగనిచో మరెప్పుడు కల్గుతుంది. ఈ పద్ధతి ఏమి బాగోలేదు. మంచిది కాదు. అనగా ఒకవైపు విశ్వాసం మరోవైపు మనస్సులో అనుమానాలు, అపోహలు కూడ ఉండడం." బయటికి మాత్రం మేము విశ్వసించాము అని అంటారు. కాని కొన్ని వ్యవహారాలలో వారికి అనుమానాలు చోటు చేసుకుంటాయి. తెలిపారు. ".... నన్ను తిరస్కరించిన వారు, నాపై ఆరోపణలు చేయువారు వారు నన్ను గుర్తించలేదు. ఎవరైతే నన్ను స్వీకరించారో ఆ తరువాత కూడ అనుమానాలను కల్గియున్నచో అతడు వారికంటే దురదృష్టవంతుడు. చూసి కూడ అంధుడైనాడు. "(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 73-74 ఎడిషన్ 1984) ఇది విశ్వాస ప్రామాణికం. మన అందరి ప్రామాణికం ఇలా ఉండాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే తమ తరువాత ఖిలాఫత్ పరంపర కొనసాగుతుందని తెలిపారు. (రిసాలా అల్ వసియ్యత్, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 306) కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే కాకుండే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ మసీహ్ మౌవూద్ అవతరించిన తరువాత ప్రారంభమయ్యే ఖిలాఫత్ పరంపర ప్రళయ దినము వరకు కొనసాగుతుందని తెలిపారు. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 6, పుట 285, ముసన్నిద్ అన్నూమాన్ బిన్ బషీర్, హదీస్ 18596, ఆలముల్ కుతుబ్ బెహ్రూత్ 1998) ఈ ఖిలాఫత్ అహ్మదియ్య హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి విధానాలనే కొనసాగించు వ్యవస్థ. ఆ న్యాయనిర్ణేత, ధర్మమూర్తి యొక్క తీర్మాణాలను కొనసాగించునట్టి వ్యవస్థ. తమ ప్రతిజ్ఞలో ప్రతి అహ్మదీయుడు ఖిలాఫత్‌తో ముడిపడి ఉంటానని, విధేయతను కనబరుస్తానని వాగ్దానం చేస్తుంటాడు. కావున ఈ విధముగా కూడ ఖిలాఫత్‌తో ముడి ఉంటూ, విధేయతను కనబర్చుటకు ప్రయత్నించుట కూడ ప్రతీ అహ్మదీయుడి విధి. లేనిచో బైఅత్‌కు అర్థమే ఉండదు. కావున ప్రతి అహ్మదీయుడు తమ విశ్వాసాన్ని, నమ్మకాన్ని పెంచుకోనుటకు ఎల్లప్పుడు ప్రయత్నిస్తు ఉండాలి.

మరల జమాఅత్ సభ్యులకు ఖుర్ఆన్ కరీంను శ్రద్ధతో పారయణం చేయడం, అర్థం చేసుకోవడం వైపు ఆసక్తిని పెంచుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: "నేను పదే పదే ఈ విషయాన్ని గూర్చి నాతో అనుబంధాన్ని ఏర్పర్చుకున్న వారికి హితోపదేశం చేస్తూ తెల్పుచున్నాను. అల్లాహ్ తాలా ఈ పరంపరను సత్యాన్ని తెలియజేయు దైవ స్వప్నాల దర్శనార్థం స్థాపించాడు. ఎందుకనగా ఈ స్థాయి లేనిదే ఆచరణాత్మక జీవితంలో ఎలాంటి తేజస్సు, కాంతి వంటివి పుట్టుకరావు. " మరల తెలిపారు. " నేను కోరునదేమనగా స్వచ్ఛమైన ఆచరణల ద్వారా ఇస్లాం యొక్క విశిష్టతలు ప్రపంచానికి తెలియజేయాలి. అల్లాహ్ తాలా ఈ కార్యక్రమము కోసమే నన్ను అవతరింపజేశాడు. అందుకే ఖుర్ఆన్ షరీఫ్‌ను పదే పదే పారాయణం చేయండి. కాని కేవలం గాథలుగా కాకుండా ఒక తత్వంగా భావించి పారాయణం చేయండి. " (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 155, ఎడిషన్ 1984)

కావున ప్రతి ఒక్కరు తమను పరిశీలించుకోవాలి. అంతేగాని ఈ ప్రాపంచిక వ్యవహారాలలో మునిగిపోయి తమ బైఅత్ లక్ష్యాన్ని మర్చిపోవద్దు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: "ఖుర్ఆన్ కరీం బోధనలు, విజ్ఞతలు మరియు ఆదేశాలను అర్థమయ్యేటట్లు వివరించడానికి, అందుకు అనుగుణముగా ఆచరింపజేయుటకు అల్లాహ్ తాలా నన్ను అవతరింపజేశాడు. కావున నా బైఅత్ పరంపరలో చేరిన వారు ఈ ప్రాధాన్యతను అర్థం చేసుకొని ఖుర్ఆన్ కరీం యొక్క విజ్ఞానాన్ని, వివేకాలను పరిశీలించవలెను. ఆ అర్థాలను, విశ్లేషణలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రూహాని ఖజాయిన్‌ను మనం అర్థం చేసుకుంటూ చదవనంత వరకు, వారు (అ) మనకు అందించిన లిటరేచర్‌ను మనం అర్థం చేసుకుంటూ చదవనంత వరకు మనకు సాధ్యం కాదు. మరల వారు (అ) ఇలా తెలిపారు: ఖుర్ఆన్ కరీం ఏదో కథల గ్రంథం కాదు, జీవనాన్ని ప్రసాధించే గ్రంథం.

ఇదొక కార్యాచరణ. దీనికి అనుగుణముగా ఆచరించడం ప్రతీ అహ్మది ముసల్మానుడి బాధ్యత.

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

ఒకవేళ మనం ఇక్కడికి వచ్చి, ఈ దేశాలకు వచ్చి, మన లక్ష్యాన్ని మర్చి పోయినచో, ప్రాపంచిక పనులలో మునిగిపోయినచో, తమ కుటుంబాలను ఖుర్ఆన్ కరీం బోధనలకు అనుగుణముగా తీర్చిదిద్దుకొనుటకు ప్రయత్నించనిచో మన పిల్లలు, మన వారసులు ధర్మం నుండి దూరమైపోతారు. ఇది కృతజ్ఞతలకు బదులుగా, అల్లాహ్ తాలా అనుగ్రహాలను అగౌరవపర్చినట్లు అవుతుంది. కావున ప్రతి అహ్మదీయుడు వారు పాత అహ్మదీయులైనను, నూతన అహ్మదీయులైనను ఇక్కడ జన్మించిన అహ్మదీయులైనను, ప్రస్థానం చేసి వచ్చిన అహ్మదీయులైనను ఇక్కడ ఆలోచించ వలసిన విషయమేమనగా, అందరు అల్లాహ్ తాలా సాన్నిహిత్యాన్ని పొందుట, అతని ఆరాధన హక్కును చెల్లించుట, అతని గ్రంథాన్ని చదువుట, అర్థం చేసుకోనుట, అందుకు అనుగుణముగా నడుచుకొనుటను తమ ప్రాథమిక లక్ష్యముగా భావించుకోవాలి. అప్పుడే మనం బైఅత్ హక్కును చెల్లించువారలము అవుతాము.

ప్రస్థానం చేసి వచ్చినవారు వారు ప్రాపంచిక వ్యతిరేకతలను నుండి సురక్షితముగా బయటపడి ఇక్కడి వచ్చారు. కాని వారు ధర్మానికి అనుగుణముగా నడుచుకొనువారు కానిచో, ఖుర్ఆన్ కరీంను అర్థం చేసుకొనుటకు ప్రయత్నించని వారుకానిచో వారు అల్లాహ్ తాలా అనుగ్రహాలకు వారసులు కాలేరు. అదే విధముగా నూతన అహ్మదీయులు, ఇక్కడ ఉన్నటు వంటి పురాతన అహ్మదీయులు అందరు కూడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా కేవలం బైఅత్ చేయడం వలన లక్ష్యం పూర్తిగా నెరవేరదు. మనలను మనం ఇస్లాం బోధనలకు అనుగుణముగా మల్చుకున్నప్పుడు మాత్రమే లక్ష్యం నెరవేరుతుంది. ఇది మనం అల్లాహ్ తాలా గ్రంథాన్ని పారాయణం చేయనంత వరకు మరియు అర్థం చేసుకోనంత వరకు సాధ్యం కాదు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " నేను నిజాన్ని తెల్పుచున్నాను. ఇదొక కార్యక్రమము. దీనిని అల్లాహ్ తాలా అదృష్టవంతుల కొరకు ఏర్పాటు చేశాడు. దీని నుండి ప్రయోజనం పొందినవారే శుభగ్రస్తులు. నాతో అనుబంధాన్ని ఏర్పర్చుకున్న మీరు దేనినైతే మీరు సాధించాలని అనుకున్నారో దానిని సాధించామని ఎన్నడు ఎన్నడు గర్వించకుడు. సత్యమేమనగా, తమ తీవ్ర వ్యతిరేకతలు, తిరస్కరణల వలన అల్లాహ్‌కు ఆగ్రహాన్ని తెప్పించిన ఆ దుష్టుల కంటే కొంత మేరకు మీరు అదృష్టవంతులు. మరొక సత్యమేమనగా మీరు సద్భావనతో వ్యవహరిస్తూ అల్లాహ్ తాలా ఆగ్రహం నుండి మిమ్ములను మీరు కాపాడుకొనుటకు చింతించారు. కాని వాస్తవమేమనగా మీరు శాశ్వత జీవితాన్ని ప్రసాదించు చెలిమ వరకు చేరుకున్నారు కాని ఇంకా మీరు ఆ చెలిమ నుండి నీటిని త్రాగలేదు.

కావున మీరు దేవుని దయానుగ్రహాలతో ఆ భాగ్యాన్ని కోరుకోండి, తద్వారా అతడు మీకు దాహార్తిని తీర్చును. ఎందుకనగా దేవుని అనుగ్రహం లేకుండా ఏది సాధ్యం కాదు. " దేవుని అనుగ్రహం లేనిచో, అనుగ్రహం లేకుండా ఏది సాధ్యం కాదు. అందుకే అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని ఎల్లప్పుడు కోరుకోండి. తెలిపారు. " ఎవరైతే ఈ చెలిమ నుండి నీటిని త్రాగుదురో వారు ఎన్నటికి నాశనం చెందరని నేను ఖచ్చితముగా తెలుసుకున్నాను. ఎందుకనగా ఆ నీరు జీవితాన్ని ప్రసాదిస్తుంది. వినాశనం నుండి కాపాడుతుంది. షైతాన్ దాడుల నుండి రక్షిస్తుంది. , ఆ చెలిమ నుండి నీటిని త్రాగే విధానం ఏమిటి?. ఆ విధానం ఏమిటనగా అల్లాహ్ తాలా మీపై విధిగావించిన ఆ రెండు హక్కులను చెల్లించండి. పూర్తి నిబంధనలతో చెల్లించండి. వాటిలో ఒకటి దేవుని హక్కు. రెండవది అతని దాసుల హక్కు. ఏ విధముగానైతే మీరు సాక్ష్యమిచ్చునప్పుడు పలుకునట్లుగానే అదే విధముగా మీ దేవున్ని ఏకేశ్వరుడిగా భావించుము. అష్హదు అన్ ల్లా ఇలాహ ఇల్ల ల్లాహు అనగా అల్లాహ్ గాకుండా మరొక అభిమానించబడువాడు, అనుగ్రహించువాడు, విధేయతను చూపించ బడు వాడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. ఇది ఎంత గొప్ప ప్రియమైన వాక్యమనగా, ఒకవేళ ఈ వాక్యము యూదులకు, క్రైస్తవులకు లేదా ఇతర అన్యారాధులకు, విగ్రహారాధులకు నేర్పించినచో, వారు దానిని అర్థం చేసుకున్నచో వారు ఎన్నడు ఎన్నడు నాశనమయ్యేవారు కాదు. అంతమొందేవారు కాదు. ఈ ఒక్క వాక్యము లేనందునే వారిపై వినాశనం, విపత్తులు వచ్చిపడ్డాయి. వారి ఆత్మలు కుష్ఠిరోగానికి గురై నాశనమైపోయాయి. "

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 184-185, ఎడిషన్ 1984)

కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏ విధముగా శాంతపరిచారో, జామీనును ఇచ్చారో చూడండి. అనగా మీరు ఏ చెలిమ వద్దకైతే చేరుకున్నారో, బైఅత్ చేసి ఏ షరతునైతే అంగీకరించారో ఒకవేళ దాని నుండి నీటిని త్రాగినచో, ప్రయోజనాన్ని పొందినచో, కేవలం మాటలకే పరిమితం కాకుండా ఆచరించి చూపినచో మీ ఆధ్యాత్మిక ఎన్నడు నాశనం కాదని మీకు జామీను ఇవ్వడం జరుగుతుంది. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఖుర్ఆన్ కరీం సందేశాన్ని, అల్లాహ్ తాలా ఆదేశాలను కొనసాగింప జేయడం, విస్తరింపజేయడం కోసం అవతరించారు. కావున తెలిపారు. అందుకే బైఅత్ చేయడం ఒక్కటే సరిపోదని గుర్తుంచుకోండి. అల్లాహ్ తాలా నడవడికను కూడ చూస్తాడు. ఎవరైతే అందుకు అనుగుణముగా నడుచుకుంటారో వారు అల్లాహ్ తాలా అనుగ్రహాల నుండి దూరం చేయబడరు. ఎన్నడు నాశనం కారు. ఈ నడవడిక స్థితి అష్హదు అన్ ల్లా ఇలాహ ఇల్లా ల్లాహు అనే కలిమను మీ అంతర్గత బహిర్గత వాక్కుగా మల్చుకుంటారో అపుడే అది సాధ్యమవుతుంది. అల్లాహ్ తాలాను మించి మరొకరు ప్రియులు కాకూడదు. అల్లాహ్ తాలా ప్రీతియే గాకుండా మరోకదానిని యాచించ కూడదు. అల్లాహ్ తాలా ఆదేశాల పట్ల సంపూర్ణ స్థాయిలో విధేయతను కనబర్చాలి. కావున ఇప్పుడు ప్రతీ ఒక్కరు మనం కలిమాను పఠించినప్పుడు మనం అన్నింటిపై అల్లాహ్ తాలానే ప్రియమైనవాడిగా భావిస్తున్నామా?. అతని ప్రీతి పొందడమే మన లక్ష్యమా?. నిజంగా మనం అల్లాహ్ తాలా ఆదేశాల పట్ల పూర్తి విధేయతను కనబర్చుతున్నామా? అని తమ విషయంలో ఆత్మపరిశీలన చేసుకోవాలి.

ఒకవేళ నమాజ్ సమయంలో మనం నమాజ్ చదువుటకు వెంటనే శ్రద్ధను చూపనిచో, ఒకవేళ మనం మన ప్రాపంచిక కార్యకలాపాలను వీడి అల్లాహ్ తాలా పిలుపును విని వెంటనే నమాజ్ కొరకు చేరుకొనిచో నోటితో కలిమా చదివినా కూడ మన హృదయంతో ఏదో తెలియని ఒక గోప్యమైన విగ్రహం ఉన్నట్లే. మన ప్రాపంచిక కార్యకలాపాలు దేవునికి భిన్నముగా నిలబడియున్నాయి. నా వ్యాపారంలో లాభము మరియు నా పనులలో శుభములు అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే కల్గుతాయి అని ఒక విశ్వాసి ఈ నమ్మకంతో ఉంటాడు. అంతేగాకా నా ప్రాపంచిక కార్యకలాపాలు అల్లాహ్ తాలా పిలుపుకు భిన్నముగా వచ్చి ఎలా నిలబడుతాయి ? అనే ఆలోచన కూడ ఉండాలి. ఒకవేళ అలాగే నిలబడినచో మనం కలిమ యొక్క ఆంతర్యమును అర్థం చేసుకోలేదు. మనం నోటితో స్వీకరించిన కూడ మన నడవడిక మాత్రం మన నోటి మాటకు సహకరించడం లేదు. మనం నీటి చెలిమ దగ్గరకు వచ్చాము, కాని నీటిని త్రాగుటకు చేతిని ముందకు చాపలేదు. కావున వారు (అ) ఇలా తెలిపారు. ఒకవేళ ఈ పరిస్థితియే నెలకొన్నచో మనం బైఅత్ హక్కును చెల్లించలేదని అర్థం.

ఈ కలిమా యొక్క సాక్ష్యం కేవలం పై విషయాన్ని మాత్రమే గుర్తుచేయడం లేదు. అదే విధముగా మీరు అల్లాహ్ తాలా యొక్క హక్కును చెల్లించండి అని మాత్రమే తెలియజేయడం లేదు. అల్లాహ్ తాలా దాసుల హక్కులను చెల్లించమని ఏ విధముగానైతే తెలియజేశాడో, ఆదేశించాడో వాటికి అనుగుణముగా నడుచుకొమ్మని కూడ తెల్పుతుంది. మానవుడు ఈ రెండు హక్కులను చెల్లించినప్పుడే నిజమైన విశ్వాసి అనబడుతాడు. అప్పుడే ఒక నిజమైన అహ్మదీ ముసల్మానుడు తన బైఅత్ హక్కును చెల్లించిన వాడు అవుతాడు.

మరల వారు (అ) తమ బైఅత్‌లో చేరువారిని ఉద్దేశించి ఇలా తెలిపారు: "ఒకవేళ మీరు ప్రాపంచికుల వలే ఉన్నచో మీరు నా చేతిపై ప్రాయశ్చిత్తం చేసుకున్న అది మీకు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చదు. నా చేతిపై ప్రాయశ్చిత్తం చేయడమనేది ఒక మరణాన్ని కోరుకుంటుంది. తద్వారా మీరు ఒక నూతన జీవితాన్ని పొందుతూ ఒక నూతన జన్మను పొందగలరు. " అనగా బైఅత్ చేసిన తరువాత మీకు ఒక నూతన ఆధ్యాత్మికమైన జీవితం లభించాలి. ఒకవేళ ఆ ఆధ్యాత్మిక జీవితం లభించనిచో, గతంలో మాదిరిగానే ప్రాపంచిక కోరికలు, ఆశలు ఉన్నచో మీరు చేసిన బైఅత్ వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. మరల తెలిపారు. " మనస్ఫూర్తిగా బైఅత్ చేయనిచో అది ఎలాంటి సత్ఫలితాలను ఇవ్వదు.

నా బైఅత్ ద్వారా అల్లాహ్ తాలా మనస్ఫూర్తిగా అంగీకారంను కోరుకుంటున్నాడు. కావున ఎవరైతే నిండు మనస్సుతో నన్ను స్వీకరిస్తారో , తమ పాపముల నుండి నిజమైన ప్రాయశ్చిత్తంను చేసుకుంటారో అట్టివారి పాపాలను క్షమాప్రపూర్ణుడైన, కరుణామయుడైన అల్లాహ్ తప్పకుండా క్షమిస్తాడు. అప్పుడు అతడు తల్లి గర్భం నుండి జనించిన వారివలే భావించబడుతారు, దేవదూతలు వారిని సంరక్షిస్తుంటారు. "

పూర్తిగా ఏమి తెలియని వారిలా మారిపోతారు. మరల ఇలా తెలిపారు. " ఒక గ్రామంలో ఒక్క పుణ్యాత్ముడు ఉన్నా కూడ అల్లాహ్ తాలా ఆ పుణ్యాత్ముడి వలన, అతని కోసం ఆ గ్రామాన్ని వినాశనం నుండి కాపాడుతాడు. కాని ఎప్పుడైతే వినాశనం వస్తుందో అప్పుడు అది అందరిని నాశనం చేస్తుంది. కాని అతడు తన దాసులలో ఏదో ఒక విధముగా కాపాడుకుంటాడు. ఒకవేళ ఒక్కరు సత్పుర్షులు ఉన్నా కూడ అతని కొరకు ఇతరులు కాపాడబడుతారు. ఇదే అల్లాహ్ తాలా సాంప్రదాయం. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 262, ఎడిషన్ 1984)

కావున ఆ ప్రాపంచిక సూత్రాలను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. అల్లాహ్ తాలా తన స్వచ్ఛమైన దాసుల దుఆలను ఆలకిస్తాడు. వారి సత్కార్యములను ఆమోదిస్తాడు. కావున మనం కూడ కేవలం అల్లాహ్ కొరకే నమాజ్‌లు చేయాలి. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకే సత్కార్యములను చేయాలి అనే విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.

నేడు ప్రపంచ పరిస్థితులను చూసినచో చాలా భయంకరమైన వినాశనపు మబ్బులు మనపై కమ్ముకుంటున్నట్లుగా కనబడుతుంది. అమెరికా ప్రధాన మంత్రి తన ప్రసంగంలో ఒకవేళ రష్యా పరమాణుబాంబులను ఉపయోగించినచో అందుకు సమాధానంగా రెండవ వైపు నుండి కూడ పరమాణుబాంబులనే ఉపయోగించడం జరుగుతుంది. ఆ తరువాత వినాశనమే కనిపిస్తుంది. ప్రపంచం అంతమైపోతుంది అని అన్నాడు. కావున ఈ దేశాలలో ఉన్నవారు, ఇక్కడికి వలస వచ్చిన వారు మేము ఇక్కడ సురక్షితముగా ఉన్నామని ఏ మాత్రం భావించకండి. ఎవ్వరు కూడ ఎక్కడ సురక్షితముగా లేరు. ఈ అగ్రదేశాల నాయకుల మేధడులు తిరిగినప్పుడు వీరు మంచి చెడులను పట్టించుకోరు. కావున ఇట్టి పరిస్థితులలో అహ్మదీయులు దుఆలు చేస్తుండాలి. తమ నమాజ్‌లను అల్లాహ్ తాలా కొరకే ప్రత్యేకించాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా సత్పుర్షుల వలన , తన సత్య దాసుల వలన అల్లాహ్ తాలా ఇతరులను కూడ కాపాడుతుంటాడు. ఈ వాస్తవమే మనకు అల్లాహ్ తాలా వాక్యముల నుండి ఖుర్ఆన్ కరీం నుండి తెలుస్తుంది. కావున ఇక్కడికి వచ్చి మేము సురక్షితముగా ఉన్నాము, మన పిల్లల భవిష్యత్తు సురక్షితముగా ఉన్నది అని ఎవరు కూడ భ్రమలో ఉండకూడదు. నిజానికి మనం చాలా భయంకరమైన కాలంలో జీవితాన్ని కొనసాగిస్తున్నాము. ఇలాంటి పరిస్థితులలో మనలను ఎవరైన కాపాడువారున్నచో అది కేవలం అల్లాహ్ తాలా ఒక్కడే. కావున స్వయముగా మీరు కూడ అతని ముందు మోకరిల్లండి, మీ పిల్లలను కూడ అతని ముందు మోకరిల్లునట్లు చేయండి. తద్వారా తమను తామ రక్షించుకుంటూ, తమ పిల్లలను కూడ రక్షించుకోగలరు.

ఈ ప్రపంచం మనలను కాపాడదు. మన భవిష్యత్తునుగాని, మన పిల్లల భవిష్యత్తును గాని సురక్షితముగా ఉండనివ్వదు. మనం లా ఇలాహా ఇల్లా ల్లాహు ముహమ్మదు రసూలుల్లాహ్ అనే కలిమా యొక్క హక్కును నెరవేర్చినచో అల్లాహ్ తాలా మన వినమ్రతతో కూడిన దుఆల వలన మరియు మన సత్కార్యముల వలన ఈ ప్రపంచాన్ని కాపాడుతాడు.

కావున నేటి ఈ పరిస్థితుల దృష్ట్యా ఈ ప్రపంచ పరిస్థితులు ఇంకా చేజారక ముందే ఈ పరిస్థితులు చక్కబడడం కోసం దుఆలు చేయండి.

హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు. " ఆపదకంటే ముందు చేయునదే సత్కార్యమనబడుతుంది. ఒకవేళ తరువాత చేసినచో అది ఎలాంటి ప్రయోజనాన్ని చూకూర్చదు. అప్పుడు అల్లాహ్ తాలా స్వాభావిక ఉత్సాహంతో చేయునట్టి సత్కార్యములను స్వీకరించడు. పడవ మునుగుచున్నప్పుడు అందరు ఏడుస్తారు." పడవ మునుగుచున్నప్పుడు అందరు ఆర్తనాధాలు పెట్టుకుంటారు. మునగబోతుందని తెలియగానే అహకారాలు మ్రోగుతాయి. " కాని అలా ఏడ్వడం, అరవడం స్వాభావిక చర్యగా భావించబడుతుంది. అందుకే అది ఆ సమయంలో ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చదు. కాని ఆ సమయానికంటే ముందే ఏడ్చినచో, రోదించినచో అది ప్రయోజనాన్ని కల్గిస్తుంది, శాంతి యుత పరిస్థితులను నెలకొల్పుతుంది.

మరల తెలిపారు. " దేవున్ని పొందడానికి కూడ ఈ రహస్యంనే అనుసరించాలి. ఎవరైతే సమయాని కంటే ముందే జాగరుకులుగా ఉంటారో, ఎంత జాగరుకులుగా అనగా వారిపై పిడుగు పడుతుందో అనేంతగా ఉన్నచో వారిపై ఎన్నడు పిడుగు పడదు. " వారు జాగరుకులుగా ఉన్నారు. పిడుగు పడుతుందని గ్రహించిన జాగ్రత వహించినచో మేఘాలు ఎంతగా గర్జించిన కూడ వారిపై పిడుగు పడదు. " కాని ఎవరైతే పిడుగు పడుతుండగా చూస్తూ అరుస్తాడో అతనిపై పడుతుంది. అతనిని నాశనం చేస్తుంది. ఎందుకనగా అతడు పిడుగుకు భయపడుతున్నాడు గాని దేవునికి కాదు."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 265, ఎడిషన్ 1984)

మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో స్పష్టముగా మనలను హెచ్చరించారు. అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని ఏర్పర్చుకోదలచినచో

ఇప్పుడే ఏర్పర్చుకోండి. ఇప్పటికి భయానక పరిస్థితులు కొద్ది మేరనే కమ్ముకున్నాయి. లేదా పూర్తి స్థాయిలో ప్రయత్నించినచో ఆ పరిస్థితులను అదుపు కూడ చేయవచ్చును. కాని ఏ సమయంలోనైన ఇవి విస్తరించవచ్చును. కావున నేడు అహ్మదీయుల విశ్వాసం, అల్లాహ్‌తాలాతో వారికి ఉన్న అనుబంధం, వారి దుఆలు మాత్రమే ప్రపంచాన్ని కాపాడకల్గుతాయి.

ప్రపంచపట్ల సానుభూతిని గుండెల్లో ఏర్పర్చుకొని దుఆలను చేయండి. ఒకవేళ అల్లాహ్ మరియు అతని దాసుల హక్కులను చెల్లించటకు ఆసక్తిని చూపనిచో ఈ అందమైన ప్రపంచం పాడుబడిపోతుందని తమ తమ పరిదిలో ఈ ప్రపంచీకులకు నచ్చజెప్పండి. కావున ప్రతి అహ్మదీయుడు ఆ ఆలోచనతో తమ కర్తవ్యాన్ని నెరవేర్చుటకు ప్రయత్నించండి.

దుఆల వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. "చూడండి! మీరు కష్టపడి కొంత వరకు వ్యవసాయం చేస్తుంటారు. లాభము చేకూరుతుందనే నమ్మకం ఉంటుంది. అదే విధముగా శాంతియుత రోజులలో కష్టపడాలి. ఇలాంటి పరిస్థితులలో దేవున్ని గుర్తు చేసుకున్నచో అట్టి స్మరణకు మాధుర్యంను పొందుతారు. నిజానికి ప్రాపంచిక పనులలో నిమగ్నమైన తరువాత నమాజ్‌లకు వెళ్ళాలంటే కష్టంతో కూడిన పనియే. వారు (అ) చాలా స్పష్టముగా తెల్పినారు. చూడండి! ప్రాపంచిక పనులలో నిమగ్నమైనచో కొన్ని సందర్భాలలో నమాజ్‌లకు వెళ్ళుటకు కూడ ఇబ్బందికరంగానే ఉంటుంది. తహజ్జుద్ కోసమైతే ఇంకా కష్టముగా ఉంటుంది. మరల ఇలా తెలిపారు. ఒకవేళ ఇప్పుడే వాటిని అలవర్చుకున్నచో తరువాత అవి కష్టముగా అనిపించవు. ఒకవేళ దుఆలను చేసినచో కరుణామయుడైన, దయాసాగరుడైన అల్లాహ్ ఉపకారం చేస్తాడు." మరల తెలిపారు. "చూడండి! ఇప్పుడు మీరు పనులు చేయగల్గుతారు. (అనగా ప్రాపంచిక కార్యకలాపాలను చేస్తుంటారు) మీ ప్రాణాలపై, మీ కుటుంబీకుల ప్రాణాలకై కరుణాదృక్పథంతో వ్యవహరిస్తారు. (అనగా వారి అవసరాలను తీర్చుతుంటారు) మీ పిల్లలపై మీకు దయ కల్గుతుంది. ఏ విధముగానైతే ఇప్పుడు మీరు వారిపై కరుణను చూపుతారో ఇది కూడ ఒక విధానమే. (అనగా ప్రాపంచిక పరంగా మీరు వారిపై దయను చూపుతారు. ఇదొక విధానం. మరొక విధానం కూడ ఉన్నది అదేమనగా) నమాజ్‌లలో వారి కోసం దుఆలు చేయండి. రుకూలలో దుఆలు చేయండి. మరల సజ్దాలో దుఆలు చేయండి. అల్లాహ్ తాలా ఈ విపత్తులను తప్పించాలని, వినాశనం నుండి కాపాడాలని దుఆ చేయండి.

దుఆలు చేయువారు ఎన్నడు కోల్పోవడం జరుగదు.

దుఆలు చేయువారు నిద్రపోవువారి వలే చనిపోవడం అంటూ ఎన్నడు జరుగదు. ఒకవేళ అలా జరుగనిచో దేవుడు ఎన్నడు గుర్తించబడడు. అతడు తన స్వచ్ఛమైన దాసులలో మరియు ఇతరులలో వ్యత్యాసంను చూపుతాడు. ఒకరు పట్టుబడుతారు, మరొకరు కాపాడబడుతారు. మొత్తానికి మీరు మీలో పూర్తి స్థాయిలో స్వచ్ఛతను ఏర్పర్చుకోండి.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 266, ఎడిషన్ 1984)

నిజానికి చూసినచో వారు (అ) ఈ వాక్యములను తావూన్ అనే మహమ్మారి వ్యాపిస్తున్న తరుణంలో వినిపించారు. కాని నేడు కూడ ప్రపంచ వినాశనపు సంకేతాలు కనిపిస్తున్నాయి. నేను తెల్పినట్లుగా ఇందుకోసం మనం అల్లాహ్ తాలా సన్నిధిలో పూర్తి భక్తి శ్రద్ధలతో మోకరిల్లవలెను. ఈ విధానమే మనలను మనం కాపాడు కోవడానికి, ప్రపంచాన్ని కాపాడడానికి తెరిచి ఉన్నటు వంటి ఒక మార్గం.

మరల జమాఅత్ సభ్యులకు ఉన్నత సుగుణాలను అలవర్చుకొమ్మని తెల్పుచూ వారు (అ) ఇలా తెలిపారు. ఉన్నత సుగుణాలను ప్రదర్శించడం కూడ అల్లాహ్ తాలా ఆదేశాలలో ఒక ఆదేశమే. ఈ క్రమంలోనే వారు అలైహిస్సలాం ఇలా తెలిపారు. "గుణగణాలను సంస్కరించుకోవడం చాలా కష్టమైన పని. మానవుడు తనను తాను క్షుణ్ణంగా పరిశీలించుకోనిదే ఈ సంస్కరణ సాధ్యం కాదు." తమను తాము పరిశీలించుకుంటూ ఉండండి. మీరు రోజంతయు చేయు సంభాషణలను, జీవితం ఏ విధముగా కొనసాగుతుంది?, ఏ విధముగా రోజులు గడుస్తున్నాయి?. ఏ ఏ సత్కార్యములను చేశారు?, ఏ ఏ చెడు పనులను చేశారు?, ఎన్ని మంచి మాటలను పలికారు?, ఎన్ని చెడు మాటలు పలికారు?. అని ఎప్పటి వరకైతే మనలను మనం పరిశీలించుకోమో అప్పటి వరకు సంస్కరణ అనేది జరుగదు. మరల తెలిపారు. "నోటి దురుసు శత్రుత్వాన్ని పెంచుతుంది. అందుకే తమ నోటిని ఎల్లప్పుడు అదుపు చేసుకోండి."

మరల తెలిపారు. "చూడండి! ఏ వ్యక్తి కూడ తన మంచిని కోరు వ్యక్తితో ఎన్నడు శత్రుత్వాన్ని పెంచుకోడు. అలాంటప్పుడు మంచి పనులు చేయు సామర్థ్యం ఉండికూడ, గుణగణాలను సంస్కరించుకొను తెలివి తేటలున్నా కూడ తన మనస్సుపై ఎలాంటి కనికరంను చూపించుకోకుండా తనను తాను ఆపదల వేసుకొను వ్యక్తి ఎంతటి మూర్ఖుడో" (ఆలోచించండి). (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 346, ఎడిషన్ 1984) అనగా వివేక వంతుని లక్షణమేమనగా, మానవునిలో ఉన్నటు వంటి, అల్లాహ్ తాలా ఇచ్చినటు వంటి శక్తి సామర్థ్యములను, ఎంతో క్రమశిక్షణగా, ఎంతో క్రమ పద్ధతిగా ఉపయోగించుకుంటూ మానవుడు తన ప్రతి పని ద్వారా ఉన్నత సుగుణాలను ప్రదర్శించవచ్చును. చిన్న చిన్న విషయాలలోనే దుర్గుణాలను చూపినచో తన ప్రాణాలకే హాని కల్గించువాడగును.

గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, ఇస్లాం వ్యక్తిగత విషయాలలోనే సహనం, ఓర్పును, ఉన్నత సుగుణాలను ప్రదర్శించమని, గొడవలు, తగువులాటలు పెట్టుకోవద్దని సూచిస్తూనే చట్టపరిదిలో ఉంటూ తమ ధార్మిక పౌరుషాన్ని కూడ చూపించాలని హితోపదేశం చేస్తుంది. ఈ క్రమంలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ధార్మిక పౌరుష ప్రదర్శనను గూర్చి తెల్పుచూ ఇలా తెలియజేశారు. "ఏ వ్యక్తి అయితే ఈ పరంపర నుండి అనగా ఇస్లాం ధర్మం నుండి బహిరంగముగా బయటికి వెళ్ళుతాడో, పైగా అతడు దూషిస్తాడో, అతి భయంకరమైన శత్రుత్వాన్ని ప్రదర్శిస్తాడో అతని వ్యవహారం వేరుగా ఉంటుంది. ఉదాహరణకు అనుచరులు రిజ్వానుల్లాహి అజ్మయీన్‌లు కష్టాలను ఎదుర్కొన్నారు. వారి బంధువులే ఇస్లాంను దూషించు చుండగా విని భరించారు. వారు వారి బంధువులే అయినా, పరస్పరం సంబంధాలున్నా కూడ " (అనగా మంచి సంబంధాలున్నప్పటికి , దగ్గరి బంధుత్వాలు ఉన్నప్పటికి) "వారికి ఇస్లాంకే ప్రాధాన్యతనివ్వ వలసి వచ్చింది. "

మరల తెలిపారు. "...... ఒక వ్యక్తి ఇస్లాంకు శత్రువు. అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషిస్తుంటాడు. కావున అతని నుండి దూరంగా ఉండడం, అతనిని ద్వేషించడం సబబే అవుతుంది. కాని ఒకవేళ ఒక వ్యక్తి తన ఆచర వ్యవహారాలలో బద్ధకస్తుడైనచో అతని తప్పిదాలను మన్నించబడుటకు అతడు అర్హుడగును. అంతేగాకా అతనితో ఉన్న అనుబంధాలకు భంగం కలుగకుండా చూసుకోవడం కూడ సముచితమే. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 346)

ఆ॰ ఒకవేళ ఎవరైన వ్యతిరేకించనిచో, అతనితో సత్సంబంధాలను కొనసాగించ వచ్చును. వారితో మంచిగా వ్యవహరించవచ్చును. కాని ఎవరైన బహిరంగముగానే వ్యతిరేకిస్తూ, ఇస్లాంను మరియు ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించుచున్నచో అతనికి నచ్చజెప్పవలెను. నచ్చజెప్పిన విననిచో అతని విషయంలో ధార్మిక పౌరుషాన్ని ప్రదర్శించవలెను. ఆ విధముగానే ప్రతి అహ్మదీయుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి విషయంలో కూడ అలాంటి ధార్మిక పౌరుషాన్నే ప్రదర్శించాలి.

ఏ వ్యక్తి అయితే నచ్చజెప్పినా వినకుండా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యతిరేకముగా దూషణలు చేస్తున్నచో అలాంటి వ్యక్తులతో మనం స్నేహపూర్వక హస్తమును ముందుకు కొనసాగించలేము. ఏ అహ్మదీయుని పౌరుషం కూడ ఇట్టి చర్యను భరించదు.

మీలో అనేకులు పాకిస్తాన్ నుండి ఇక్కడి వచ్చినవారు ఉన్నారు. అక్కడి పేరుగాంచిన ముల్లాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యతిరేకముగా ఎలాంటి దుర్భాషలు చేస్తుంటారో వారికి వ్యక్తి గత అనుభవం గలదు. ఒకవేళ వారితో ప్రేమగా వ్యవహరించమని, వారి దుష్టత్వములు వారిపై పడుటకు దుఆలు చేయవద్దని మనలను ఎవరైన అడ్డుకున్నచో మన పౌరుషం ఇందుకు అంగీకరించదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిన సిద్ధాంతమే ఇక్కడ కూడ వర్తిస్తుంది. హా॰ ఇలాంటి వారి విషయంలో మనం చట్టాన్ని చేతులోకి తీసుకోము. ఎందుకనగా ఇది కూడ ఇస్లామీయ బోధనలో భాగమే. ఎట్టి పరిస్థితులలో కూడ చట్టాన్ని మనం చేతులోకి తీసుకోకూడదు.

బైఅత్ చేసిన తరువాత అహ్మదీయులలో కనిపించవలసిన ఒక ప్రత్యేకతను గూర్చి మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఇలా తెలిపారు. "పరస్పరం ప్రేమానురాగాలను, సోదరభావాలను పెంచుకోండి" అని వారు (అ) తెలిపారు.

ఈ విద్యలను వివరిస్తూ వారు (అ) ఇలా తెలిపారు: మన జమాఅత్ సభ్యులు పరస్పరం స్వచ్ఛమైన సానుభూతిని కల్గి ఉండనంత వరకు వారిలో ప్రేమాభిమానాలు ఏర్పడవు. శక్తివంతులు బలహీనులను ప్రేమించవలెను. అనగా ఎవరికి ఏ విధమైన సామర్థ్యములు, తెలివి తేటలు ఉన్న వారు వాటిని ఉపయోగించి బలహీనులను ఆధరించవలెను. కాని ద్వేషించకూడదు, అయిష్టతను వ్యక్తపర్చకూడదు. వారు (అ) ఇలా తెలిపారు: ఎవరైన పొరపాటును చూసినచో వారితో మర్యాదగా వ్యవహరించడం లేదని, ద్వేషంగా, అసహనంగా చూస్తున్నారని నేను వింటున్నాను. వారు (అ) తెలిపారు. ఈ విధానం సరైనది కాదు. వారు (అ) ఇలా తెలిపారు ఒకరి

మరొకరి తప్పొప్పులను కప్పిపుచ్చినప్పుడే, ఒకే ప్రేగును పంచుక పుట్టిన అన్నదమ్ముల వలే ఇతరులతో వ్యవహరించినప్పుడే జమాఅత్ అనబడుతుంది. వారు (అ) చాలా బాధతో తెలిపారు. జమాఅత్‌లో అంతర్గత విభేదాలు మంచివి కావు. అనుచరులు

రజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్‌లు కూడ పరస్పరం ప్రేమాను రాగాలను, సోధర బాంధవ్యంను పెంపొందించుకున్నారు. అలా ఒక జమాఅత్‌గా ఏర్పడినారు. వారు (అ) తమ జమాఅత్ సభ్యులు కూడ ఇలాగే అనగా పరస్పరం అనుచరుల వలే సోదర బాంధవ్యమును కల్గియుండాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఇలా తెలిపారు. “ఆ పరంపరను అనుసరించియే అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను ఏర్పాటు చేశాడు. (అనగా అనుచరులను పోలిన పరంపర) వలే. అలాంటి సోదరభావంనే అతడు ఇక్కడ ఏర్పాటు చేయును. అల్లాహ్ తాలాపై నాకు చాలా నమ్మకం ఉన్నది. ఇలా తెలిపారు. చూడండి! ఒకరు మరొకరిని గూర్చి ఫిర్యాదు చేసుకోవడం, మనస్సును గాయపర్చడం, దుర్భాషలాడుచూ ఇతర మనస్సును నొప్పించడం, పేదవారిని మరియు నిస్సహాయులను చులకనగా చూడడం చాలా పెద్ద పాపం.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 348–349, ఎడిషన్ 1984)

ఇవి ఉన్నత సుగుణాలు. ఒకరి మరొకరి మనోభావాలను గౌరవించాలి. ఇలా గౌరవించుకున్నప్పుడే మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి నమ్మకాన్ని పూర్తి చేసిన వారము అవుతాము. అప్పుడే మనం అల్లాహ్ తాలా వారు (అ) తో వారి జమాఅత్ కొరకు చేసిన వాగ్దానం మేరకు ఆయా బహుమతులను పొందుటకు అర్హులము అవుతాము. అప్పుడే మనం అల్లాహ్ తాలా అనుగ్రహాలను పొందుటకు అర్హులము అవుతాము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమయంలో భారతదేశంలోని అనేక జాతులు మరియు తెగలవారు జమాఅత్‌లో చేరినారు. నేడు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన వాగ్దానాల ప్రకారం ప్రపంచపు అనేక జాతులు, తెగలు, వంశస్థులను, రూపురేఖలు ఉన్నవారిని జమాఅత్‌లో చేర్పించినాడు. నేడు కూడ చేర్పిస్తున్నాడు. కావున ఇది అల్లాహ్ తాలా ఆయా జాతులు, తెగలు మరియు వంశస్థులపై చేసిన ఉపకారం. అతడు వారిని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజంలోచేరుటకు మరియు హుజూర్ (స) ప్రియ శిష్యుడి జమాఅత్‌లో చేరుభాగ్యమును కల్పించాడు. అందరిని కలిపి ఒకజాతి వారిని చేశాడు. హుజూర్ అలైహిస్సలాం కూడ మీరు పరస్పరం సోదరులు అని ప్రత్యేక శ్రద్ధను చూపించారు. హుజూర్ (అ) తెలిపారు. “ నిజానికి మీ తండ్రులు వేరైన కాని చివరికి మీరందరికి ఆధ్యాత్మిక పరమైన తండ్రి ఒక్కరే ఉన్నారు. అందరు ఒకే చెట్టు కొమ్మలాంటివారు. ”

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 349, ఎడిషన్ 1984)

కావున మనం ఏజాతికి చెందిన వారమైన అనగా తెల్లవారమా, ఆఫ్రికన్‌లమా, అమెరికన్‌లమా, పాకిస్తానీయులమా, భారతీయులమా లేదా హస్పానీ సంతతికి చెందినవారమా అని చూడకుండా అహ్మదియ్య జమాఅత్‌లో చేరిన తరువాత మనమందరం ఒకే ఆధ్యాత్మిక తండ్రికి చెందిన పిల్లలముగా మారిపోయాము. కావున మరెవరిపై కూడ మరొకరికి జాతి పరంగా, వంశపరంగా, రంగుల పరంగా ఎలాంటి ప్రాధాన్యత లేదు. ఎందుకనగా మనందరి ఆధ్యాత్మిక తండ్రి ఒక్కరే. ఈ ప్రకటననే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి ఖుత్బాలో ప్రకటించారు. అందువలన మనం ఈ విషయాన్ని అర్థం చేసుకోని, ఐక్యమత్యంతో కలిసి మెలసి పని చేయాలి. ఒకరు మరొకరి మనోభావాలను గౌరవించుకున్నప్పుడే అల్లాహ్ తాలా మనకు అభివృద్ధిని చేకూర్చును ఇన్షా అల్లాహ్. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు. “ మన జమాఅత్‌ను అల్లాహ్ తాలా ఒక ఆదర్శవంతమైన సమాజంగా తీర్చిదిద్దాలనుకుంటున్నాడు. ” (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 9, ఎడిషన్ 1984) మానవుడు ఎలాంటి ఘనకార్యములు చేయకుండా కేవలం ఒట్టి మాటలతోనే ఆదర్శవాదిగా నిలువగలడా?. ఆదర్శవాదిగా నిలువడానికి చాలా ప్రయత్నం చేయవలసి ఉంటుంది. ఎంతో కృషి చేయాలి. కావున మనం కూడ శ్రమించాలి. తమ ప్రార్థనల ప్రామాణికాన్ని పెంచుకోవాలి. తమ సుగుణాల ప్రామాణికాన్ని పెంచుకోవాలి. పరస్పరం ప్రేమానురాగాలు, సోదర బాంధవ్యముకు చెందిన ప్రామాణికాన్ని కూడ స్థిరపర్చుకోవాలి. ఆపై మనం ఆదర్శవంతులుగా నిలుస్తున్నామా? లేదా? అని చూసుకోవాలి.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనకు మన ప్రామాణికాన్ని సాధించుకోవడంను గూర్చి శ్రద్ధను కనబర్చుతూ ఇలా తెలిపారు. “ అల్లాహ్ తాలా నిష్టాపరులను ప్రేమిస్తాడు. అల్లాహ్ తాలా వైభవాన్ని గుర్తుచేసుకొని ఎల్లప్పుడు స్మరించుకుంటూ ఉండము. ” అనగా అల్లాహ్ తాలా భయాన్ని, భక్తిని మనస్సులో ఏర్పర్చుకొనుము. “ అందరు అల్లాహ్ దాసులే ననే విషయాన్ని గుర్తుంచుకొనుము. ఎవరిపై దౌర్జన్యం చేయకుము. ఎవరిని దూషించకుము. ఎవరిని చులకనగా చూడకుము. ” మరల ఇలా తెలిపారు. “ సమాజంలో ఒక్కడు చెడ్డవాడు ఉన్నా అతడు అందరిని చెడ్డవారిగా మార్చుతాడు. ”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 9ఎడిషన్ 1984)

హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు. మనస్సులో దైవభీతి ఉన్నప్పుడే ఉన్నతమైన ఆలోచనలు, ఉన్నతమైన సుగుణాలు పుట్టుకొస్తుంటాయి. ఈ క్రమంలోనే జమాఅత్ సభ్యులకు హితబోధ చేస్తూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. “ మన జమాఅత్ కొరకు ప్రత్యేకించి దైవభీతి కావలెను. ప్రత్యేకించి వారు అవతార పురుషుడిగా ప్రకటించుకున్న మహోన్నతునితో అనుబంధాన్ని పెంచుకుంటూ, వారి బైఅత్ పరంపరలో చేరినందున (అవసరం). ఫలితముగా ఎవరిలోనైతే అసూయ, ఈర్ష్య, అన్యారాధన భావాలు ఉంటాయో లేదా మరేదైన ప్రాపంచిక చింతనలో మునిగిపోయి ఉంటారో వారందరు ఆయా విపత్తులనుండి కాపాడబడుదురు. ”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 10, ఎడిషన్ 1984)

మరల వారు (అ) ఇలా తెలిపారు. “మన జమాఅత్ సభ్యులు ప్రాపంచిక బాధలన్నింటికంటే తమ ప్రాణాలకై అధికంగా బాధపడాలి. ” మానవునికి ప్రాపంచిక పరమైన ఎన్నో బాధలుంటాయి. కాని తెలిపారు. అలా కాదు. అన్నింటిని మించిన బాధలు మీ గుండెలో ఉండాలి. ఆ బాధేమిటి?. వారిలో దైవభీతి ఉన్నదా? లేదా? ” (అనే బాధ). (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 35, ఎడిషన్ 1984)

కావున ఒకవేళ మనం మన బైఅత్ హక్కును చెల్లించాలనుకున్నచో , ఒకవేళ మనం అల్లాహ్ తాలా ఉపకారములకు కృతజ్ఞతలు తెల్పదలచినచో ముందుగా మనం మన స్థితిగతులను గూర్చి ఎల్లప్పుడు పరీక్షించుకోవలసిన అవసరం ఉన్నది. మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆకాంక్ష మేరకు మన జీవితాన్ని జీవించే భాగ్యాన్ని అల్లాహ్ తాలా మనకు కల్పించుగాకా!. ధర్మానికి ప్రాపంచికతపై ప్రాధాన్యతనిచ్చుగాకా! అల్లాహ్ తాలా యొక్క భయం మన మనస్సులో కల్గుగాకా!. మనం వాస్తవముగా అష్హదు అన్‌లా ఇలాహా ఇల్లా ల్లాహు అనే కలిమా యొక్క హక్కును చెల్లించు వారలము అవుదుము గాకా!. అల్లాహ్ తాలా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అందించిన శుభవార్త మేరకు మనం చివరి కాలపు జమాఅత్‌లో పరిగణించబడుదుము గాకా!. అల్లాహ్ తాలా మనకు ఇట్టి భాగ్యాన్ని కల్పించుగాకా!.

ఇప్పుడు ఇక్కడికి వస్తుండగా అమీర్ సాహెబ్ గారు ఈ మస్జిద్‌ను 28 సంవత్సరాల క్రితం ఈ రోజునే అనగా 14 అక్టోబర్ రోజున ప్రారంభించినట్లు తెలిపారు. దీనిని ప్రారంభించారు. ఈ మస్జిద్‌ను నిర్మించి నేటికి 28 సంవత్సరాలు గడిచాయి.

ఇక్కడ ఉండేవారు, ఈ ప్రాంతములో ఉండేవారు పురాతన అహ్మదీయులైనను, నూతన అహ్మదీయులైనను ఈ 28 సంవత్సరాలలో వారు తమ ఆధ్యాత్మికతను ఏ స్థాయి మేరకు పెంచుకున్నారో, ఏ స్థాయి మేరకు ఈ మస్జిద్ హక్కును చెల్లించుటకు ప్రయత్నించారో పరిశీలించుకోవాలి.

అల్లాహ్ తాలా ఇక ముందు కూడ ఈ మస్జిద్ వచ్చేవారికి ఎన్నో దశబ్దాలను , ఎన్నో శతబ్దాలను అనుగ్రహించుగాకా!, అన్ని రకాల ప్రాపంచిక విపత్తుల నుండి కూడ కాపాడుగాకా!, కాని మనం మస్జిద్‌ల హక్కులను చెల్లించనప్పుడే, వాటిని జనావాసాలుగా తీర్చిదిద్దినప్పుడే ఇది సాధ్యమవును. అల్లాహ్ తాలా మనకు ఈ అనుగ్రహాన్ని కూడ కల్పించుగాకా!. (ఆమీన్).

**వర్తమాన ఖలీఫా వాఖ్యములు**

**“అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. ”**
**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)**

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్**



**SABIR BURQA HOUSE**
**ALL TYPES OF READYMADE BURQA**

**ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును**

CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 17 NOV 2022 Issue No. 46.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/-) (WEIGHT: 20-50, grms / issue)

**(సంచిక 43-44 వ తరువాత పర్యాటక నివేదిక:-)**

"మస్జిద్ ఫతహ్ అజీం"ను రంగు రంగుల లైట్లతో అలంకరించారు. వాటి వలన మస్జిద్ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి చాలా దూరం వరకు వెలుగులు విరజిమ్ముతున్నాయి. తమ ప్రియమైన ఖలీఫా గారి ఆహ్వానించుటకు మరియు హుజూర్ అన్వర్ గారి శుభప్రదమైన ముఖమును దర్శించుకొనుటకు అమెరికా ఖండానికి చెందిన సుదూర ప్రాంతపు నగరాలు మరియు గ్రామాల నుండి హుజూర్ అన్వర్ గారి అభిమానులు వందలాది సంఖ్యలో ఉదయం వరకే అక్కడికి చేరుకున్నారు. పురుషులు, స్త్రీలు మరియు పిల్లలు, వృద్ధులతో కూడిన ఒక జన సముద్రంలా కనిపించసాగింది. వారందరు తమ ప్రియమైన, అభిమానమైన ఖలీఫాను చూడడానికి పరితపించసాగారు.

జాయిన్ జమాఅత్‌సభ్యులే కాకుండా ఆస్టిన్, బాల్టీమోర్, బూస్టన్, బ్రోక్లైన్, బేపోవాయింట్, సెంట్రల్ జర్సీ, షికాగో, కోలంబోస్, హవాయి, డేటన్, డెట్రాయిట్, డలాస్, అట్లాంటా, హార్ట్‌ఫోర్డ్, హ్యూస్టన్, ఇండియానా, కన్సాస్ సిటీ, సియాటల్, సేయింట్ లాయిస్, లాంగ్ ఆయిలేండ్, మేరిలాండ్, ఆయివా, మియామి, మిల్వాకి, నార్త్ జర్సీ, నార్త్ వర్జీనియా, పోర్ట్ ల్యాండ్, న్యూయార్క్, వాషింగ్‌టన్, రెచ్మండ్, సేక్రామింటూ, ఫలాడెల్ఫియా, పేట్స్‌బర్గ్, ఫైయినేక్స్, ఓష్‌కోష్, అవుర్‌లేండ్, సేయింట్ పాల్, సౌత్ వర్జీనీయా, తూసాన్, వాలంగ్‌బరో, యార్క్, సరాక్యూజ్‌కు చెందిన జమాఅత్‌ల నుండి కూడ వందాలది మంది అభిమానులు చేరుకున్నారు.

మరల కొన్ని జమాఅత్‌ల నుండి కొందరు సభ్యులుచాలా దూరాన్ని ప్రయాణించి తమ ప్రియతమ ఖలీఫాను అహ్వానించుటకు జాయిన్‌కు చేరుకున్నారు. అల్ అబామా నుండి వచ్చివారు 782 మైళ్ళను, షార్లట్ నుండి వచ్చినవారు 813 మైళ్ళను, బ్రోక్లైన్ నుండి వచ్చిన వారు 839 మైళ్ళను, అల్‌బాని నుండి వచ్చిన వారు 864 మైళ్ళను, డెలాసెస్ నుండి వచ్చేవారు 961 మైళ్ళ దూరాన్ని ప్రయాణించి జాయిన్‌కు చేరుకున్నారు.

అదే విధముగా లాస్ వేగాస్ నుండి వచ్చినవారు 1778 మైళ్ళను, తూసాన్ నుండి వచ్చినవారు 1784 మైళ్ళను, సియాటిల్ నుండి వచ్చినవారు 2014 మైళ్ళను, లాస్ ఏంజిల్స్ నుండి వచ్చిన వారు 2046 మైళ్ళను, సెక్రామింటో జమాఅత్ నుండి వచ్చిన వారు 2072 మైళ్ళ దూరాన్ని ప్రయాణించి తమ ప్రియతమ ఖలీఫాను చూడడానికి మరియు అహ్వానించడానికి జాయిన్‌కు చేరుకున్నారు.

ఈ సభ్యులలో పురుషులు మరియు స్త్రీలలో అధికులు తమ జీవితంలో మొదటి సారిగా హుజూర్ అన్వర్ గారిని చూడడానికి, తమ ప్రియతమ ఖలీఫా తమకు చాలా దగ్గరి నుండి చూడడానికి వచ్చారు. వారి ఒక్కొక్క క్షణం ఎదురు చూపులతో ఎంతో భారంగా గడిచిపోతున్నాయి. ఎం.టి.ఏకు చెందిన కెమరా అట్టి ఆహ్వాన ఘట్టాన్ని చిత్రీకరిస్తున్నది. ప్రతి ఒక్కరి చూపు హుజూర్ అన్వర్ గారి వాహనం ప్రవేశించు అహ్మదియ్యా సెంటర్ ద్వారం వద్దనే కేంద్రీకృతమై ఉన్నది.

చివరికి ఆ అపురూపమైన శుభప్రదమై, అనుక్షణం గుర్తుంచుకోదగిన చారిత్రాత్మక క్షణం రానే వచ్చింది. సరిగ్గా 7 గంటల 35 నిమిషాలకు హుజూర్ అన్వర్ గారు వాహనం నుండి బయటికి వచ్చారు. తమ చేతిని పైకి ఎత్తి అందరికి అస్సలాము అలైకుం తెలిపారు. మరోవైపు నుండి కూడ సభ్యులు చేతులు పైకి ఎత్తారు. హుజూర్ అన్వర్ తమ అభిమానులను చూస్తూండిపోయారు. ఆ అభిమానులు, ఖిలాఫత్‌కు అంకితభావం గల మిరుగుడు పురుగుల చూపులన్నియు తమ ప్రియమైన ఇమాం శుభప్రదమైన ముఖాన్ని చూస్తూనే ఉండిపోయారు. అనేక మంది కన్నుల నుండి కన్నీరు కారసాగింది. సభ్యులు నినాదాలు చేయసాగారు. స్త్రీలు మరొక ప్రాంగణంలో ఉన్నారు. హుజూర్ అన్వర్ తమ అభిమానుల మధ్యలో నుండి నడుస్తూ వెళ్ళుతున్నారు. మహిళల ప్రాంగణం వైపు చూస్తూ తమ చేతిని పైకి ఎత్తారు. వారికి కూడ అస్సలాము అలైకుం తెలిపారు. నలువైపుల నుండి వ అలైకుం అస్సలాం అనే సమాధానాలు మారుమ్రోగాయి. మహిళలు, బాలికలు తమ చేతులను ఎత్తి తమ ప్రియతమ ఖలీఫాకు స్వాగతం పలికారు. నేడు జాయిన్ నేలపై ప్రేమాభిమానాలతో కూడిన నూతన గాథలు లిఖించబడసాగాయి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి నివాస ఏర్పాట్లు మస్జిద్ ఫతహ్ అజీం కు బయట ఉన్నటు వంటి అతిథి గృహంలో చేశారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి చేరుకున్నారు. 8 గంటల 10 నిమిషాలకు హుజూర్ అన్వర్ మస్జిద్ ఫతహ్ అజీంకు చేరుకొని మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌లను కలిపి చదివించారు. నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ తమ నివాసానికి తిరిగి వెళ్ళిపోయారు.

**జమాఅత్ అహ్మదియ్య అమెరికాను గూర్చిన సంక్షిప్త పరిచయం:-**

జమాఅత్ అహ్మదియ్య అమెరికా చరిత్రలో 1920వ సంవత్సరం చాలా ప్రత్యేకతను సంతరించుకున్న సంవత్సరం. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు గారి ఆదేశం మేరకు లండన్ నుండి హజ్రత్ డాక్టర్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ రజి గారు అమెరికాకు మొదటి ముబల్లిఘ్‌గా 26 జనవరి 1920వ తేదిన ఇంగ్లాండ్ ఓడరేవు అయినా లివర్ పూల్ నుండి బయలుదేరినారు. 21 రోజుల ప్రయాణం తరువాత 15 ఫిబ్రవరి 1920న వారు అమెరికాలోని ఫలాడ్ లిఫియా ఒడరేవుకు చేరుకున్నారు. కాని వారిని ఆ దేశంలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నారు. అంతేగాకా ఏ ఓడలో వచ్చారో అదే ఓడలో తిరిగి వెళ్ళమని తీర్మాణం చేశారు. హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ రజి గారు ఈ తీర్మాణంనకు వ్యతిరేకముగా వాషింగ్‌టన్ న్యాయస్థానంలో వ్యాజ్యము వేశారు. అందువలన వారిని సముద్రపు తీరాన ఒక ఇంట్లో బంధించారు, ఒక విధముగా చెప్పదలచినచో ఖైది చేశారు. ఆ ఇంటి నుండి బయటికి వెళ్ళడాన్ని నిషేధించారు. కాని పైకప్పుపై తిరుగుటకు అనుమతి గలదు. ఆ ఇంటి తలుపు రోజు కేవలం 2 సార్లు మాత్రమే తెరుచుకునేది.

ఆ ఇంట్లోనే మరికొందరు యురోపియన్‌లు కూడ ఖైది చేయబడ్డారు. హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ రజి గారు ఆ సందర్భం నుండి ప్రయోజనాన్ని పొందుతూ తమ తోటి ఖైదీలకు ప్రచారం చేయడం ప్రారంభించారు. ఫలితముగా 2 నెలల వ్యవధిలోనే 15 మంది ఖైదీలు ఇస్లాంను స్వీకరించారు.

అమెరికాకు చెందిన భూభాగంలో బైఅత్ చేసిన మొట్టమొదటి అహ్మదీయుని పేరు మిస్టర్ ఆర్.ఐ రౌచ్‌ఫోర్డ్. వారు గాకుండా బైఅత్ చేసిన వారు జెమీకా బ్రిటీష్ గయానా, పోలాండ్, రష్యా జర్మనీ, అజోరూస్, బెల్జియం, పోర్తుగాల్, ఇటలీ, ఫ్రాన్స్‌కు చెందినవారు ఉన్నారు.

సయ్యిదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు గారికి హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ రజి గారు అమెరికాలో ఖైది చేయబడ్డారనే విషయం తెలియగానే వారు రజి అమెరికా ప్రభుత్వపు ఈ విధానం పట్ల చాలా తీవ్ర విచారణను వ్యక్తపరుస్తూ ఇలా తెలిపారు. "అమెరికా తానొక శక్తి వంతమైన దేశంగా ప్రకటించుకుంటుంది. ఇప్పటి వరకు ఆ దేశం ప్రాపంచిక ప్రభుత్వాలతో పోరాడవచ్చును, వాటిని ఓడించి ఉండవచ్చును. కాని ఆధ్యాత్మిక ప్రభుత్వానితో అది ఇంతవరకు పోరాటం చేసి చూడలేదు. ఇప్పుడు అది మనతో పోరాడిచూసినచో అది మనలను ఎన్నటికి ఓడించలేదని తెలుసుకుంటుంది. ఎందుకనగా అల్లాహ్ తాలా మనకు తోడుగా ఉన్నాడు. మనం అమెరికాకు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ప్రచారం చేద్దాం. వారిని ముసల్మానులుగా తీర్చిదిద్ది వారిని అమెరికాకు పంపుదాం. వారిని అమెరికా అడ్డుకోలేదు. అమెరికాలో ఒకరోజు లా ఇలాహా ఇల్లా ల్లాహు ముహమ్మదుర్రసూ లుల్లాలహ్ అనే కలిమా మారుమ్రోగుతుంది, తప్పకుండా మారుమ్రోగుతుందని నేను విశ్వసించుతున్నాను.

మే1920లో అమెరికా ప్రభుత్వం హజ్రత్ ముఫ్తి సాహెబ్ రజిపై ఉన్న నిబంధనలను తొలిగించింది. అందుకు గల ప్రధాన కారణమేమనగా, వారు రజి ఖైదీలు చేయబడిన వారందరిని ఎక్కడ ముసల్మానులుగా మార్చివేస్తారో అనే భయం పట్టుకున్నది. అందుకే అక్కడి ప్రభుత్వం వారిని అమెరికాలో ప్రవేశించుటకు అనుమతిని ఇచ్చింది. హజ్రత్ ముఫ్తి సాహెబ్ రజి గారు న్యూయార్క్‌లో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని జమాఅత్ మిషన్‌ను ప్రారంభించారు. ఆ తరువాత 1921లో వారు రజి షికాగోకు వెళ్ళారు. అక్కడ ఒక భవనాన్ని కొనుగోలు చేసి జమాఅత్ కేంద్రాన్ని స్థాపించారు. ఈ భవనంను మిషన్ హౌజ్‌గా, నివాసంగా, మరియు మస్జిద్‌గా కూడ ఉపయోగించేవారు. జులై 1921లో వారు రజి ఆ మిషన్ హౌజ్ నుండే జమాఅత్ అమెరికాకు చెందిన "ముస్లిం సన్‌రైజ్" అనే సంచికను ప్రారంభించారు. ఈ సంచిక నేటికి కూడ క్రమం తప్పకుండా ప్రచురించబడుతూనే ఉన్నది.

(మిగితా భాగం తదుపరి సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz